# సుభద్రా సదన్

సౌభద్ర



ప్రకాశానికి చిన్నప్పటినుండీ తండ్రింటె భయం. ఎప్పుడూ కాలం తల్లి దగ్గర గడిపేవాడు. స్కూలుఫైనలు పరీక్ష మంచి మార్కులతో పాసయ్యాడు. ప్రకాశం తండ్రి ఒక షావుకారు గుమాస్తా. చదివింత కల తెవాతో అతని కంఠతటితో సమాప్తమయింది అంగుళాల ఉద్యోగాలకు దర్ఖాస్తు పెట్టించాడు కొడుకు చేత. ప్రకాశం తలలో మొలకెత్తిన ఆశలు పైకిరాకుండానే మణిగిపోయాయి. ఒకటి రెండుసార్లు తల్లి

చదివితె బాగుండునని.

ఒకసారి ఏదోపనిమీద ప్రకాశం కొట్లోకి వెళ్ళేసరికి షావుకారూ, తనతండ్రి మాటలాడుతున్నారు. ప్రకాశం రాకను గమనించిన షావుకారు బంగారయ్య అతని దెస చూసి అడిగాడు.

"ఏమయ్యా! ప్రకాశం! పరీక్షలలో మార్కు లెలా వచ్చాయేం?"

"బాగానే వచ్చాయండి."

"మరి ముందేంచేస్తావు?"

"నాన్నగారి యిష్టమండి."

కష్టాలు చూడొద్దూ? మనవ్వ కలిగొటరవ్వాలనుంది మీనాన్నకి—అవుతానా? తెమలు బోలెడుంటాయి. బతుకు వెళ్ళొద్దూ?"

షావుకారు మాటలకు ప్రకాశం తండ్రి చిరునవ్వు నవ్వాడు. షావుకారు ప్రకాశం నుంచి ప్రత్యుత్తరానికి నిరీక్షిస్తున్నాడు.

"ఏదో ఉద్యోగం చేస్తానండి" అన్నాడు ప్రకాశం తలవంచుకుని.

"సరేలే. ఇంటికెళ్లు వచ్చినపని చూసుకుని" అని పంపించాడు ప్రకాశాన్ని. తర్వాత ప్రకాశం తండ్రికి షావుకారుతో చాలాసేపు వాగ్యుద్ధమయ్యింది.

'విన్నారుగా! అబ్బాయి మాటలు. లేత బుర్రలో యిప్పట్నించీ సంసారం గొడవలు చొప్పించి బాధపెట్టడం నేనొప్పను కిరీటి గారూ!"

"ఆమాట నిజమే! అభాగ్యుడికి అంబారీ ఏనుగని బహుమతి ఇచ్చారట వెనకటికి రాజుగారు. అలాగ—వీడికి మంచి మార్కులొచ్చినంతమాత్రాన నేను చీకటిలోకి నడవమేనా?"

చూడు కిరీటి బాబూ! - నాకు డబ్బంటే వచ్చేప్రీతి. మనిషికంటే డబ్బుని విలువగా చూస్తాను. ఒక్కమాట. నీకున్న పదువులో, తెలివిలో నాకేపాటుంది? దారినపోయ్యే వాళ్ళంతా-అంగాస్త్రం, వినాయకుడిబొజ్జ, మసిబూసుకున్న యీ వికారాకారాన్ని కెందుకు దణ్ణమెడతారూ? డబ్బు. డబ్బు మూలాన. నాకు తెలుసు. అన్ని పెడతావున్న దశాలు నాడబ్బుకేగాని నాకు కావని. అంచేతే మనిషిని నమ్మను. అలాటోణ్ణి, నా మనసు ప్రకాశం మొకంచూసి మంచి మేసింది. నువ్వన్ని చెప్పు పంతులూ!, ప్రకాశాన్ని నాదు గుమాస్తాగిరిలో పడేసి ఆనక సంసారమీద లేకస తమతమాతూ వుంటే నూని కుమలటం నాకు నచ్చదు అగ్గి, సముద్రం — చదువాయా లున్నప్పుడే దివ్వని వెలిగించకపోతే దీపావళ్ళప్పుడే అవుతుందా. నువ్వెలిగించేదీం నీకొడుక్కు డక్క కాకుండా వింతవాళ్ళకి కూడా వెలుగిస్తదిగా. మంటిగొల్లాటక్కుగా ఖల్లు మస్తుగా వున్నారు — ప్రకాశంలాటోళ్ళు మచ్చుకొక్కరే. అందుకే నేనింత బిసువుచేసేది.

"ఈ రోజుల్లో కాలేజీ చదువులంటే ఎలా వున్నాయో మీకు తెలియనిది కాదు. వేలకు వేలు..."

"అయ్యన్నీ నా కొదిలెయ్. నువ్వు మాత్రం "ఊఁ" అను. ఒక కాయితంముక్క మీదో సంతకం గిలికిపడేయ్. అలా అని నువ్వేమీ అనుమానించక. ప్రకాశం సంపాదించినప్పుడు కాని వాడు బాకీ తీర్చక్కరలేదు."

"అదిసరే—కాలేజీలో చదివే కుర్రకారు వ్యవహారాలూ, వ్యాసంగాలూ..."

"అబ్బబ్బ. అంతా నాకు తెలుసులే నాన్నా! అయితే మిడతలదండొస్తదని విత్తు వయ్యటం మానామా? ఒంటెని తింటాదని ద్రావకం ముట్టి బంగారం శుద్ధి చెయ్యటం మానామా?—నువ్వియ్యన్ని చెప్పక ప్రకాశాన్ని పట్నం ప్రయాణం కట్టించు."

ఇంక కిరీటి మారు మాటాడలేక పోయాడు.

ఆ వూరు అంత పెద్దదీ కాదు. చిన్నదీ కాదు. టూరింగు సినిమా ఆడుతూవుంది. హైస్కూలులోనైనా విద్యార్థులు తక్కువ. ఆ వూరిలో బంగారయ్య కొట్టుకే గిరాకీ ఎక్కువ. బంగారయ్య పెసరట్లు అమ్ముకుని తర్వాత యింటింటికీ తిరిగి బట్టలమ్మి పైకి వచ్చాడని చెపుతారు. బట్టలషాపు ప్రారంభించినప్పటి నుండీ కిరీటినే గుమాస్తాగా పెట్టుకున్నాడు బంగారయ్య. డబ్బు వడ్డీలకు తిప్పాడు. మనసు నొవ్వకుండా డబ్బు వసూలు చేసేవాడు కిరీటి. అతని తెలివితేటలు బంగారయ్య వ్యాపారం పెరగడానికి పనికి వచ్చాయి.—కాని తన సంసారంలో నాలుగురాళ్ళు వెనకేసుకోవటానికి కిరీటికి నిజాయితీ అడ్డొచ్చింది. ఆ గుణాన్నే బంగారయ్య వినియోగించుకున్నాడు. మొందట బాగా తక్కువ జీతమిచ్చేవాడు. కాని తర్వాత విసిగి వదలిపోతాడని భయం వల్ల—జీతం ఎక్కువ చేశాడు. అక్కడ నుంచి కిరీటి, బంగారయ్యలకు ఒకరంటే మరొకరికి గౌరవమేర్పడింది. తన వ్యాపారానికి కిరీటే మూలమని బంగారయ్యకి గౌరవం. చాలా కాలం నుండి తనను ఉద్యోగంలో వుంచుకుని మన్నన చేశాడని కిరీటికి బంగారయ్యపట్ల స్నేహభావం. అందువల్లనే బంగారయ్య పనులన్నీ తన స్వంత వ్యవహారాలుగా పరిగణించి పని చేస్తాడు కిరీటి.

చీకటి పడుతూవుంది. అరుగుమీద దీపం దగ్గర కూర్చుని 'జాన్సను' ఇంగ్లీషు వ్యాసాలు చదువుతున్నాడు ప్రకాశం. దూరాన మర్రిచెట్టుక్రింద గుడ్డి పోలయ్య తంబుర మీటుతూ తత్వాలు పాడుతున్నాడు. పాయగా విడ ఆరేళ్ళకొడుకుని బావమనీ, 'పీనుగా'నీ తిడుతూ దబదబ బాదుతూవుంది. ఇంతకీ కారణం—పక్కడిచేయడానికి కొబ్బరికాయ కొట్టి—చలవచేస్తుందని ఆనీళ్ళను తను తాగబోతే కుర్రాడు తాగవచ్చి నేలపోశాడు—కుర్రాడు తప్పుచేశాడని శిక్షించడంకంటె, తను తాగేనీళ్ళు పోర్లతోశాడనే అక్కసుతో ఆవిడ కుర్రాణ్ణి కొడుతున్నదనిపించింది ప్రకాశానికి; పొరుగింటి బాలమ్మగారు కాఫీపొడరు బదులుకు వచ్చింది. ఆవిడ వటి వాగుడుకాయ. ప్రకాశంతల్లి సుభద్రా శివి, మితభాషి. అందుచేత ఆమె 'ఊఁ' కొట్టడం తప్పించి సమాధానం యీయటం లేదు. కాఫీ పొడిబదులుకు వచ్చినావిడ అందర్నీ గురించి కథలు కల్పించి చెపుతూవుంది. ఆవిడ మాటల్లో ఏ ఒక్కర్ని గురించీ మంచిలేదు. కాని యీమె చెప్పిన వాళ్ళుకూడా తన తల్లి దగ్గరకువచ్చి యీ మాదిరి మాట్లాడతారే! తనతల్లి ఏవొక్కరి పక్షమూ వహించదు. వాళ్ళు చెప్పినవి విని వాళ్ళకు కావలసినవి చేసి పంపిస్తుంది.

బాలమ్మగారు కాఫీపొడి కొంగుచాటున పెట్టుకుని ప్రకాశాన్ని పలకరించి వెళ్ళిపోయింది.

పక్కింటి జగన్నాధరావు గార్ని, బంగాళాదుంపలు తేలేదని భార్య 'కస్సుబుస్సు'లాడుతూవుంది. వలభై రూపాయల ఎలిమెంటరీ మేష్టర్ని పనకాలు పిండివంటలకూ అనురోజా తెమ్మంటే ఎలా?—నాటకంలో వేషాలు వేసేవాళ్ళుస్త్రీవాళ్ళకు వడ్డించడంలో లోపమెంచి, ఒకమారు తల్లి దవడమీద కొట్టాడు తండ్రి. ఏం మాట్లాడకుండా చాటున కన్నీళ్ళు తుడుచుకుంది తన వెర్రితల్లి. తండ్రి యింటికొచ్చి భోజనం చేసుండే, భుజించేదికాదావిడ ఒకసారి, తనేదో తప్పుచేసి తండ్రి గట్టిగా కొడుతూవుంటే, అడ్డువచ్చి ఆ దెబ్బలు తనుతింది—తర్వాత దగ్గరకు తీసుకుని తప్పు చెప్పి తనను బుజ్జగించింది. తన తండ్రి స్నేహితుడి నాటకంలో వేషాలువేసే వారందరూ తమ యింట్లోనే భోజనంచేసేవారు. తనతల్లి ఆ పాతిక ముప్పైమందికీ కమ్మగా పెట్టేది. వెళ్ళేటప్పుడు "పిన్నిగారూ! వచ్చే నాటకమప్పుడో—మీ చేతిభోజనం తింటా"మని దణ్ణంపెట్టి వెళ్ళేవారు. చిరునవ్వు తప్పించి ఏమీ మాట్లాడేదికాదు తనతల్లి. ఆమెది పచ్చని శరీరం. మొగాన నిండుగా బొట్టు పెట్టుకుంటుంది.

రెండిళ్ళావల, క్రిష్ణవేణమ్మగారి 'గొల్లు' మనే ఏడ్పువినబడింది ప్రకాశానికి.

"ఒరే ప్రకాశం! క్రిష్ణవేణమ్మత్తయ్య గారేడుస్తున్నారు చూడు."

ప్రకాశం అరుగుమీదనుండి వంగి చూశాడు. ఏడ్పుతగ్గింది. ఏడ్పువిని పోగడిన వీధిలోవాళ్ళు పకపక నవ్వుతూ తిరిగివస్తున్నారు. ఆవైపునుండి గుడ్డిపోలయ్య తత్వం పాడుతూవస్తున్నాడు. పోలయ్య గొంతువిని సుభద్రమ్మగారు లోపలికి వెళ్ళింది.

"ఏమిటి తాతా! ఆగొడవ?" అని అడిగాడు ప్రకాశం.

"ఏముంది నాయనా! ఎవరో తెలిసిన వాళ్ళు ఆటంబాంబునుగురించి మాట్లాడారు. ఒకటి రెండేళ్ళలో తెల్లదొరలవాళ్ళు యుద్ధంలో ఆటంబాంబు లేస్తారని. వూళ్ళ మీదకూడా యేస్తారని పదిమైళ్ళ దూరం వరకూ ఆటంబాంబు పురుగులేకుండా నాశనం చేస్తదని చెప్పుకుంటూవుంటే—తనూ, తన పిల్లలూ చచ్చిపోతారని కిష్టమ్మ తల్లి ఏడ్చింది." అన్నాడు పోలయ్య.

"తల్లీ, సుభద్రమ్మగారూ! పోలయ్య వచ్చాడు. మాధాకబళం పెయ్యమ్మా" అని పిలిచాడు—సుభద్రమ్మగారు లోపలనుంచి కొంచెం అన్నం, ఊరగాయ పట్టుకొచ్చి పోలయ్య జోలెలో వేసింది.

ఈ సంగతి చెప్పి అన్నాడు పోలయ్య.

"అతల్లి ఎప్పటిచావుకో జడిసి ఏడుస్తావుందమ్మా! చావు ఆటంబాంబు వల్లనే రావాలా తల్లీ, మరి మార్గాలు లేవా?...... నరు పెజ్ఞానమమ్మా! తన యెనక మృత్యువున్నాదనే ఎఱుకలేక తరాలవరకూ తయారుసేసి ఎంకేస్తావుంటాడు. మనం చెయ్యాల్సిందొకటే తల్లీ! చావు మనదగ్గరున్నాదనుకుని రేపు చెయ్యాల్సిన మంచిపని యీనాడే చెయ్యాలమ్మా! దానివల్ల పుణ్యమొస్తదని కాదమ్మా! మనిసికున్న మెదడు మృగానికుంటదా? పువ్వుపూసి, పరిమళించి రోజులోనే వాడిపోతది. కాకి కూసి చిరకాలముంటది. ఐతేనేం? పువ్వుబతుకు పులుగు కెక్కడొస్తది? మృత్యువుని మన శత్రువులాగా కాక మిత్రుడుగానే చూడాలి—బంగారుతల్లి నీకడుపుసల్లగావుండాలి, వస్తా

### చలోక్తులు

న్యాయాధిపతి (సాక్షి నుద్దేశించి) ఒక్కవిషయాన్ని గురించే మీరంతా అనేకరకాలుగా చెబుతున్నారే!

సాక్షి: "ఏకం సత్ విప్రా బహుధా వదంతి" అన్నారండి!

కవితా కామేశ్వరశర్మ.

## తెల్ల వెంట్రుక లుండవు

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా నవానన "విశ్వకళ్యాణ్ తైలం" అనేక వనమూలికంతో ఆయుర్వేదపద్ధతిలో తయారైనది. 50 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇది గాక మెదడుకు చల్లదనమునిచ్చును. ఉన్మాదము, తల నొప్పి వగైరా జబ్బుల రానీయదు, "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒకి సీసా రు. 5; 3 సీసాలు రు. 12. సగము నెరసివుంటే ఒకసీసా రు. 6; 3 సీసాలు రు. 15. పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7-అ 3 సీసాలు రు. 18-అ పనిచేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి పూచీ.

INDRA AYURVED BHAVAN,
(A. P.) P.O. Rajdhanwar (H. Bagh.)

గ్రైపెండ్

బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును

అన్ని షాపులలోనూ దొరకును

వ్యాపార వివరములకు వ్రాయండి

విల్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7

57-T6

## FREE

అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుండుటకుగాను, రాజ వైద్యుల సలహాలు వుచితముగా చెప్పబడును. వయస్సు, రోగసూచనలు చెప్పవలయును.

Contact:
MADAN MANJARI PHARMACY,
JAMNAGAR (SAURASHTRA)
బొంబాయి ఏజెంటు: Honest y
Tea Depot, opp, Plaza cinema
Dadar, Bombay.



## నారసింహ లేహ్యము:

బంగారుతో చేరినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 తు. డబ్బీ రు. 8-8-0. పోస్టేజి రు.1-1-0

పి. సి వి. అండ్ కంపెనీ ఆయుర్వేద నమాజం, పెండేవి (PO) నెల్లూరుజిల్లా.


# ★ సుభద్రాసదన్ ★

నమ్మా!" అని దీవించి ముందుకు సాగాడు పోలయ్య.

"ఇప్పుడిలా మంచికబుర్లు చెపుతున్నాడు కాని కళ్ళుండేప్పుడువీడు పచ్చిరౌడీ. మ్మా వీడికి అన్నంపెడితే పాపం కూడానూ" అన్నాడు ప్రకాశం.

"ఏడిశావు. ఎవరూ పెట్టకపోతే ఎలా బతుకుతాడురా పాపం! వాడు కళ్ళులేకపోయినా లోకాన్నంతని చూస్తున్నాడు. వాడెలాంటి మాటలు చెప్పాడో చూడు. మనకి కళ్ళుండీ చూడలేనిది వాడు చూస్తున్నాడు. ఎప్పుడైనా నీదగ్గరున్న దింత యితరులకి పెట్టాలి కాని తూలనాడకూడదమ్మా!" అని లోపలికి వెళ్ళిపోయింది సుభద్రాదేవి.

అవును! ఎవరూ అన్నం పెట్టకపోతే ఆకలితో మాడి చచ్చిపోతాడు. అందరి మనుషుల మాదిరే పుట్టినపోలయ్య ఆకలితో ఎందుకు చచ్చిపోవాలి—బలే విచిత్రజీవులు క్రిష్ణవేణమ్మ, బాలమ్మ, పోలయ్య—వీళ్ళందరి గొడవలో తన చదువేమీ సాగలేదు. పుస్తకంమూసి లోపలకు వెళ్లాడు ప్రకాశం. పుస్తకం షెల్ఫులో వుంచి సావడిలోకి వచ్చేసరికి కండువా కొంకికి తగిలిస్తున్న కిరీటి,

"ఒరే ప్రకాశం! బట్టలు సర్దుకో. పట్నం వెళ్ళి కాలేజీలో చేరుదువుగాని" అన్నాడు.

ప్రకాశానికి చెప్పలేనంత సంతోష మొచ్చింది. హృదయం ఆనందంతో గంతులు వేస్తూంటే తల్లిదగ్గరకు పరుగున వెళ్ళి చెప్పాడీవార్త.

"పిచ్చివెధవ! మీ నాన్నగారికి తెలియదురా నీ ఉత్సాహం" అంది తల్లి.

* * *

అవకాయ, చింతకాయ పచ్చడి లాటి ఊరగాయలు, మిఠాయి, కొరపు పూస, తినుబండారాలు జాడీలు, డబ్బాలలో సర్ది ప్రకాశం ప్రయాణానికి సిద్ధంచేసింది సుభద్రమ్మగారు.

బయటనుంచి తండ్రి పిలుస్తున్నాడు. ప్రకాశం తల్లికి పాదాభివందనం చేశాడు. జన్మెత్తిన తరువాత ప్రకాశం ఎప్పుడూ తల్లిని విడిచి వుండలేదు. చదువుకోవాలని సరదావున్నా తల్లికి దూరమౌతున్నానని దిగులెక్కువగా వుంది.—తను చూసిన ప్రతిమనిషీ ప్రేమ చూపిస్తాడు. ప్రేమ చూపించే ప్రతివ్యక్తి ప్రతిఫలాన్ని పేక్షిస్తాడు. చివరకు తన తండ్రికూడా అనేవాడు.—"వీడికోసం యింత తాపత్రయం పడుతున్నాం. చివరకేం చేస్తాడో" అని.—ఇరుగుపొరుగూ, మెచ్చులూ పలికే వాళ్ళందరకూ స్వార్థం, స్వలాభం ధ్యేయా లేక్షిస్తూ వుంటుంది తనకు.

తల్లి పుట్టినరోజున "నీకేం కావాల"ని తండ్రిఅడిగినప్రశ్నకు ఏమికోరాలో తెలియ లేదు తల్లికి. దివ్వెదగ్గర దణ్ణం పెట్టిన తల్లిని "నీకేం కావాలో అడగవేమే అమ్మా" అని తను ప్రశ్నిస్తే—"నువ్వు, మీ నాన్నగారు, అందరూ కులాసాగా వుండటం కంటె నాకేం కావాలిరా" అంది తల్లి.

సజల నయనాలతో దగ్గరకు తీసుకుని డగ్గుత్తికతో అస్పష్టంగా తల్లియిచ్చిన దీవెన తన శరీరాన్నంతటినీ స్పృశించినట్లయింది. అత్తగారింటికి కొత్తగావెళ్ళే బాలికలా వెక్కి వెక్కి యేడుస్తున్నాడు ప్రకాశం.

"ఏడవకు నాన్నా! నాన్నగారు నీకు ఉత్తరాలు వ్రాస్తూంటారులే."

"కొత్తచోటికి వెళ్ళటం భయంగా వుందమ్మా" అన్నాడు ప్రకాశం.

"భయంలేదు. అందరితో ప్రేమగా మాట్లాడు—నిన్నందరూ ప్రేమిస్తారు. ఎవరినీ కోపగించుకోకు......చెయ్యిజారిన సొమ్మైతే కొవచ్చు గాని పెదవిజారిన పలుకు తీసుకోలేము.—నీ ఓపికంతవరకూ ఎదుటివాళ్ళకి సాయంచెయ్యి. క్షేమంగావెళ్ళి—లాభంగారా." కళ్ళొత్తుకుంటూ చెప్పింది.

ప్రకాశాన్ని పట్నంలో దిగవిడిచి రావటానికి కిరీటి బయలుదేరాడు. పునిస్త్రీ పడుచు శకునంతో బండి బయలుదేరింది. బండి కదులుతూ క్రిష్ణవేణమ్మ, బాలమ్మగార్ల యిళ్ళు దాటిపోతూంది. బండిలోనుంచే, వాళ్ళిద్దరికీ వెళ్ళొస్తానని చెప్పాడు ప్రకాశం. మఱ్ఱిమానిక్రింద పోలయ్యనికూడా దాటిపోయింది బండి. వీరితో అనుభూతులు స్మృతిపథంలో మెరిశాయి ప్రకాశానికి. వీళ్ళందరి వద్దనుండీ గ్రహించదగిన సత్యమేదో కనిపించిందతనికి. అప్పుడే వూరు విడిచిపెడ్తూంది బండి. దూరాన్నుంచి ప్రకాశం మిత్రుడు ముద్దుక్రిష్ణ పరుగెత్తుకు వస్తున్నాడు. అవకాశాలు లేక కళాశాల చదువు ప్రయత్నం విరమించుకున్నాడు. ముద్దుక్రిష్ణ బండి ఆపి, మాట్లాడి ఉత్తరాలు వ్రాస్తూ వుండమని చెప్పి ప్రకాశానికి వీడ్కోలు యిచ్చాడు.

క్రమంగా మఱ్ఱిచెట్టు, ముద్దుక్రిష్ణ, గుడ్డి పోలయ్య తంబుర ధ్వని, తన వూరు దూరమై పోతున్నాయి ప్రకాశానికి—ఆకాశంలో తెల్లని మేఘాలు—పట్నవాసం, కాలేజీ చదువు—ఏవో రమ్యహర్మ్యాలు నిర్మించుకున్నాడు భావిజీవితాకాశంలో.

ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలు వ్రాసి యింటికి వచ్చాడు ప్రకాశం.

ఇప్పుడు ప్రకాశానికి ప్రకృతి, ప్రపంచం, శాస్త్రం—అంటే నిర్విరామ

ప్రాయాలేర్పడ్డాయి. హెచ్చుతగ్గులు జీవితంలో తన భావికి మరొకరి నిర్ణయాలు తీసుకునేవారు. ఇప్పుడు తన భవిష్యత్తు గురించి ప్రకాశానికి నిశ్చిత భిప్రాయాలున్నాయి.

ఆ వూళ్లో యిప్పుడొక పెర్మనెంటు సినిమాహాలు నిర్మిస్తున్నారు. ప్రకాశం వున్న వీధిని మున్సిపాలిటీవాళ్లు కంకరరోడ్డు వేశారు. విద్యుచ్ఛక్తివారు స్తంభాలు పాతడానికి విశాలంగా వ్యాపించిన మర్రిచెట్టు బాహువుల్ని కొన్నిటిని కొట్టేశారు.

ప్రకాశం యింట్లో అడుగుపెడుతూనే తలిదండ్రు లిద్దరికీ నమస్కరించాడు. వారి సాదరవీక్షణాలతని స్వాగతించాయి. పుత్రుణ్ని కంటినిండుగా చూసుకుంది సుభద్రాదేవి. ఆమె చాలా చిక్కిపోయింది.

"అంత చిక్కిపోయావేమమ్మా!" దిగులుగా అడిగాడు ప్రకాశం.

"పెద్దవాళ్లైనకొద్దీ చిక్కక బలుస్తారేంట్రా?" నవ్వుతూ అంది తల్లి.

ఈ జవాబు ప్రకాశానికి తృప్తి కలిగించలేదు. తన తల్లి కిప్పుడు యాభై సంవత్సరాలైనా నిండలేదు. — కాలేజీ జీవితం ఉత్సాహంగా ఉన్నా ప్రకాశానికి తల్లి ధ్యాసే ఎక్కువగా వుండేది. తల్లి ఆప్యాయంగా మాట్లాడుతూ పెట్టే భోజనానికి నిరీక్షిస్తూ వుండేవాడు.

"ఏరా ప్రకాశం? ఇక ముందేం చేయదల్చుకున్నావు?" అన్నం వడ్డిస్తూ అడిగింది తల్లి.

"పెద్ద చదువులు చదవాలని వుందమ్మా!"

"ఇంకా పై చదువులా?" నిట్టూరుస్తూ అంది తల్లి. "నీకున్న ఆశలు మంచివేగాని నాన్నగారి తాహతు చాలదు నాయనా."

"ఇప్పటితో ఆపేసి ఉద్యోగంలో చేరితే యిప్పటివరకూ చదివినదంతా వృధా అవుతుందమ్మా! పైకి చదివితే చాలా ఉపయోగం వుంటుంది."

"తమ పిల్లలు వృద్ధిలోకి రావాలని, మంచి ఉద్యోగాలు చేయాలని ఆశించనివారెవ్వరు?— కాని—ముత్యాలు దొరుకుతాయని మహాసముద్రంలో మునక వేస్తామా?"

"బెంగపడకమ్మా. షావుకారుగార్నెలాగో ఒప్పించి బ్రతిమాల్తాను."

నెమ్మదిగా చెప్పింది సుభద్రాదేవి.

"షావుకారుగార్ని నువ్వు బ్రతిమాల్తావు. అప్పు అప్పే అంటారు మీ నాన్నగారు. ఇప్పటికే రు 1000/-లు అయింది. తేలడమెలాగో తెలియదని బాధపడుతున్నారు... మనకిచ్చే మంచినీకూడా మితంగానే వినియోగించుకోవాలనే మన స్వభావం మీ నాన్నగారిది. ఆవు పాలిస్తోందికదా అని ఆశతో అవసరంకొలదీ పిండితే కొమ్ము విసరదా అంటారాయన—నీయిష్టం మరి."

"అవునమ్మా! నాన్నగారు నాటకాలకి ఎన్నిసార్లు పెట్టుబడి పెట్టలేదు. పెట్టిన డబ్బు ఒక్కసారైనా తిరిగి కళ్ళచూశామా?... లేదమ్మా కోపం తెచ్చుకోకు.— నేను నాన్నగార్ని నిందించటంలేదు.—ఆ డబ్బు—నా చదువుకి ఖర్చుచేస్తే వృధాఅవుతుందా? మంచి అవకాశాలు కలుగుతాయికదా.— బ్రతుకిచ్చి,— మనిషిగాచేసిన మీ యిద్దరికీ నేను పూర్తి సుఖమివ్వద్దూ?—అందుకిదేమార్గం."

ఆ సాయంత్రం షావుకారుగారింటికి వెళ్ళాడు ప్రకాశం. పొగాకు పాయలు కాల్చి చుట్టలు చుట్టుకుంటున్నాడు బంగారయ్య.

"నమస్కారమండి, బంగారయ్యగారూ!"

"ఓహో! ప్రకాశమా! రా, రా. ఎప్పుడొచ్చావు?—ఏమే మన ప్రకాశమొచ్చాడే!" భార్య మాలక్ష్మమ్మని పిలిచాడు బంగారయ్య.

ప్లేటులో లడ్డూ, చక్కిలాలూ పట్టుకువచ్చి ప్రకాశం ముందుంచింది మాలక్ష్మమ్మ.

"బాగున్నావా నాయనా?"

"బాగున్నానండి"

"పరీక్షలు బాగాయిచ్చావా?"

"ఆ బాగా వ్రాశాను"

"ఏమో.- పీకి, పిండేటి మీ నాన్న చేత అప్పుచేయించాను నీ చదువుకి" అంటున్నాడు బంగారయ్య.

"ఖరేం పరవాలేదు. మంచి మార్కులు వస్తాయి పరీక్షలో. నాకు ధైర్యంగానే వుందండి."

"కావలసిం దదేలే.- లేకపోతే నాకేం? పడేది నేగాదుగా...ఇక ముందేం చేస్తా?"

"ఉద్యోగం చెయ్యొచ్చునండి. కాని యిప్పటివరకూ చదివినది- పైచదువు చదవకపోతే- వ్యర్థమండి. ఈ చదువుతో చేసే ఉద్యోగంవల్ల ఉపయోగముండదు."

"పైచదువయ్యా- మరి డబ్బు?"

"ఎలాగో మీరే సర్దితే, తప్పమీ దక్కించినవారు తీరంచేర్చినవారౌతారు. మీరేగా చెప్పినా వినడానికి నాకేమీ అభ్యంతరంలేదు. నేనిమాత్రమైనా చదవడానికి మీరేగా కారణం!"

"ఆ–అదుగో–ఆ వినయమే తినేస్తావుంది నన్ను. ఇదుగో–ప్రకాశం–పదితిట్లు తిట్టించుకుని పావలా పుచ్చుకునేవాణ్ణి, నన్ను బాగా లొంగదీశావు.-మీనాన్న నాటకాల్లో మూలు [illegible] పట్టిచ్చాయి గావును. పరీక్షల్లో [illegible] -నీ కిప్పుడు మురుపడితే నువ్వు బియ్యేనో ఎమ్మేనో చదివి, యింటి దగ్గర గోళ్ళు గిల్లుకుంటూ కూచుంటే–మీ నాన్నే తేవాలి, మీ అమ్మే బువ్వెట్టాలి. నా అప్పుకి నేను గుడు గేలెయ్యాలి. మొదటి మాట కెలావున్నా, రెండో విషయం జరగడం వల్లకాదు అందుచేత...నువ్వు డాక్టరుకి అంటే. ఎమ్. బి. బి. ఎస్. చదువు డాక్టరవ్వు. పెళ్ళికి మంచిబేరం వలికి.....నా అప్పూ తీరిపోతుంది. నీ బతుకూ సుఖపడుతుంది." చుట్టకి నిప్పు ముట్టించుకుంటూ అన్నాడు బంగారయ్య.

"మీ అప్పుకేం లెండి. ప్రకాశం పెళ్ళిమొనే వాళ్ళమ్మగారైనా కొత్త ఊపిరి పీలుస్తారు. మొన్నో పాలెలి నప్పుడు చూశాను. కంపలావుంది.-ఏం నాటకాలో, ఏం లోకమో - ఎంగది స్తన్నాయావిడ్ని. తల్లి!-తల్లో నాలికలా పనిచేస్తుంది. నోట్లో నాలిక లేదు- 'ఏంటండీ! సుబద్రమ్మగారూ! ఈళ్ళందరికీ వంట బ్రాహ్మణ్ణి మాట్లాడకూడదా' అంటే- "చేసేదేముంది కనక?" అన్నదా ఇల్లాలు."

ప్రకాశం భారంగా నిట్టూర్చాడు.

"అందుకే ప్రకాశం తొందరగా అందుకోవాలని నేనంటూవుంట.- ప్రకాశం! - మీ నాన్న నాటకాలేసినా, ఆయన సుగుణవంతుడు. డబ్బు అప్పు తీసుకోవటాని కెంత బాధ పడతాడో, అలాగే నాటకాల్లో రంగు పూసుకొని వేళ్ళ పిచ్చి యేసాలు వహించడు. అహా-మాయింటి దిలా అన్నదికదా అని మీ నాన్న నీ మైనా అనుకో నేవు-ఈ కొట్లు, నాటకాలు. రెండింటి రద్దీవల్ల యిల్లు సరిగా చూడలేకపోతున్నాడంతే. అది సరేగాని పట్నం మెళ్ళో వచ్చిన వాసనగావాల్ను. పేటులో నాలుగుముక్క లెడితే రెండే కోరికావు ఎత్తే బుజ్జి పెద్దదే లే పాలదు. మనిషి గావాలి-వాడుగైనావు కాని, దరువేది?"

ప్రకాశానికి షావుకారికి కాలేజీ చదువులు, వ్యాసంగాలు గురించి కొంతసేపు ప్రసంగమైంది. చీకటిపడుతూవుంది. ప్రకాశం వెళ్ళడానికి లేచాడు.

"సరే.-నువ్వు దరఖాస్తులు, అయ్యేరాసుకుని సిద్ధంగా వుండు. మీ నాన్నకి నేను నచ్చచెప్తాలే-చూడవే పిల్లల్లేని యిల్లాలా! ప్రకాశం యింటికెళ్తావున్నాడు. ఏమైనా పంపకూడదూ. మళ్ళీ యింత పేనెలకొస్తావు?" అన్నాడు మాలక్ష్మమ్మతో సరసమాడుతూ.

"అయ్యో! మరెవరికన్నా వుందా ఏమి- మీ కొక్కరికే గాని. మీ కంటె ముందే పంచిలో వుంచాను. చూడు బాబూ! లడ్డూ అయిదు వున్నాయి. పట్టుకెళ్ళు. ఆతల్లి చలవ వల్ల మాగోడు పాపాలైనా పోదుల్తాయేమో!" అంది మాలక్ష్మమ్మ.

పెళ్లాన్ని చూసి ముసి ముసి నవ్వులు నవ్వాడు బంగారయ్య. మూతి విరిచింది మాలక్ష్మమ్మ. నవ్వుకుంటూ మిఠాయి దినుసుల పంచితో యింటికి మరలాడు ప్రకాశం.

(45-వ పేజీ చూడండి)

# ★ సుభద్రాసదన్ ★

(27- వ పేజీ తరువాయి)

ప్రకాశం వైద్య విద్యార్థిగా నాలుగేళ్ళ జీవితం గడిపాడు. ఈ నాలుగేళ్ళలో సుభద్రమ్మగారు శారీరకంగా బాగా నీరసించింది. దానికి ఉబ్బసం. అస్త్మ. రాత్రులు ఎడతెగక దగ్గుతూవుంటే చాలా ఆందోళన చెందేవాడు ప్రకాశం. ఎలాగైనా తల్లి రోగం నయం కావాలి. అందుకామె విశ్రాంతి తీసుకోవాలి. తండ్రితో చెప్పే ధైర్యం లేక కాలేజీకి వెళ్ళి ఉత్తరం వ్రాశాడు.

ది......——

ప్రియమైన నాన్నగారికి, విశాఖపట్నం.

హృదయపూర్వక నమస్కారములు.

నా వైద్య విద్యార్థి జీవితము ప్రారంభించి నాలుగుసంవత్సరము లవుతోంది. ఇంత వరకూ మీదయవల్ల అన్ని విషయాల్లోనూ మంచి మార్కులు వచ్చాయి. కాని-పఠనానికి, ప్రయోగానికి చాలా తేడావుంది.

నేను యింటినుండి వచ్చునప్పటికి అమ్మకు అస్త్మ కొంచెం తగ్గుముఖం పటింది. అయినా తగు జాగ్రత్త తీసుకోనిచో యీ వ్యాధి విపరీత మార్గాల విజృంభించవచ్చు-ఈ విషయాలు డాక్టరుగారితో సంప్రతించాను. బహుశా-ఆయన ఈ పాటికి మీకు చెప్పే వుంటారు. ఇప్పటిలో అమ్మకు పరిపూర్తిగా మానసిక, శారీరక విశ్రాంతి అవసరం - మీరు సర్వజ్ఞులు. మీ యెదుట నిలబడి పలికే ధైర్యం లేక, యీ ఉత్తరం వ్రాస్తున్నాను. నాకు జ్ఞానం వచ్చినప్పటి నుండీ చూస్తున్నాను. అమ్మచేసిన చాకిరికి యిప్పటికెంతో ఋణపడివున్నాము. ఎప్పుడూ మీరిచ్చిన కనీస సదుపాయాలతో తృప్తిపడటం తప్పించి స్త్రీ సహజమైన వాంఛతో నైనా ఫలానా వస్తువు తనకు కావాలని అమ్మ మిమ్మెన్నడూ అడుగలేదు. సంసారంలో దుఃఖాన్ని కూడా చిరునవ్వుతో ఎదుర్కొని, చీకటిని వెలుగుతో నింపింది.

అమ్మచేతిభోజనము తిన్నవటులున్నారు. కూతురుపెళ్ళి మీ ఖర్చుతో చేయించుకున్న మీ విధవ మేనకోడలుంది. కొడుకును అమ్మ పెంపకంలో వుంచి, వాడి విద్యకు మీడబ్బు వెచ్చిస్తూ అక్కను పుక్కిలింతలుగా పెరిగినప్పుడు అమ్మమీద మీతో-లేనిపోనివి చెప్పి అవి అబద్ధమని మీకు తెలిసినా ఆమె తృప్తి కోసం మీ చేత అమ్మను చాలా మార్లు తిన్నులు తినిపించిన - అమ్మ ఆపపడుచు, మీసోదరి లేక నా మేనత్త అయిన మంగళాంబ వుంది. నిస్వార్థమైన సేవమీది. అదలా వుంచండి — అమ్మ విశ్రాంతి తీసుకోవలసిన యీ సమయంలో ఆమె సత్తువ నెక్కువ పంచుకొన్న అత్త-మంగళాంబను కొంత కాలం యిక్కడకు రావలసినదిగా దయచేసి కోరండి. - చేతులు కాలకుండానే యీ విషయం తెలిసింది కనుక జాగ్రత్త తీసుకోవాలి. —అమ్మ కుటుంబంలో మనకు చేసిన సేవకు, మనం - యిప్పుడే జాగ్రత్త తీసుకోవటం మన విధి కదూ?

నాకు యీ వ్యాధిని తల్చుకుని మనసు వికలమై పోతూవుంటుంది. నేనూ కొన్ని ప్రత్యేక ప్రయోగాలు చేస్తున్నాను. భగవంతుడు మన కన్నివిధాలా సహాయ పడతాడనుకుంటాను.

అమ్మకు హృదయ పూర్వక నమస్కారములు తెలియజేయండి. నేను పైన వ్రాసిన విషయాలేవి అమ్మకు తెలుపవలదు.

శ్రీ బంగారయ్య దంపతులకుకూడా నమస్సులు తెలుప ప్రార్థన. ప్రకాశం."

ఉత్తరం మడిచి కవరులో వుంచి —చదువు కుపక్రమించాడు ప్రకాశం.

రమాకాంతం ప్రకాశం గదిలో వుండే మరొక వైద్య విద్యార్థి.

"ఒరే—ప్రకాశం...ఎప్పుడూ ఆ పుస్తకాలు పట్టుకునే కూర్చుంటావు కాని, ఒక కూరైనా నామొర వినవేమిరా?"

"ఇదుగో రమాకాంతం! నీకేదో మార్కులు బాగుకు సుమారుగా వచ్చాయని, యింటిదగ్గర వాళ్ళు నిన్నిక్కడికి పంపారని గుర్తుంచుకుంటే, నువ్విలా పొద్దంతా ప్రతిమా. ప్రతిమా అని ప్రతిమాలవు."

'నన్నేం చేయమంటావు చెప్పు! నాదా పొరపాటు—వెధవ- చవట! దద్దమ్మ, బాజమ్మ - వాడిదికాని-"

"ఎవరా బాజమ్మ? ఏమా కథ"? అంటూ ప్రవేశించాడు ప్రక్కగది విద్యార్థి పరమేశం.

"ఏముంది? మా మామూలేగా మనవాడికి. అమ్మాయిలు, అతిలోక సుందరులు - స్వప్నాలు- అంతేగా," అన్నాడు ప్రకాశం.

"అది కాదయ్యా! మంచి అనే పదానికి చెడు అనేమాట సృష్టించినట్లుగానే, తీపికి చేదుమాదిరే, అడకి మగతీరునే ఒక అప్సరసని తయారించిన వాడు, మరొక అప్సరసుణ్ణి చెక్కి భూమిమీద వదలేయవద్దా అంట?" అన్నాడు రమాకాంతం అభినయిస్తూ. పరమేశం పకపకా నవ్వాడు.

"నువ్వన్నావుగా నరసుడివి, వేరే ఎందుకని వూరుకున్నానేమోలే...అయినా నీ అందం ఎవరికుంది" అన్నాడు నవ్వుతూ ప్రకాశం.

"నువ్వన్ని చెప్పు ప్రకాశం-ఆ అతిలోక సుందరినుంచు అంపమనేపదమే బలాదూరనుకో."

"పైత్యప్రకోపం ఎక్కువగా వున్నట్లుంది రమాకాంతానికీవేళ" అన్నాడు ప్రకాశం.

"ఒక్క సహాయంచేయి ప్రకాశం! మరేం లేదు-నువ్వంటే ఆ అమ్మాయికి చాలా గురిలా కనిపిస్తూంది-ఇంకోలా అనుకోకు-కాలేజీ ఉత్సవాలు, సమావేశాల్లో నీపాటా మాట కూడా ప్రోత్సాహంగా వుండడంవల్ల ఉత్సాహంగా నిన్ను చూడడం నేచూశానులే-అందుచేత-ఒక్కసారి ఆమె నోటు పుస్తకమేదైనా, అడిగిపుచ్చుకొని తిరిగి నా చేత పంపించు. మీదగల కార్య మీ గంధర్వుడు తీర్చగలడు ఏం?"

"ఆ పనికూడా నువ్వే చెయ్యరాదూ?"

"చేస్తాననుకో తీరా చాలా కాలానికి కాని విరిగిన ఎముకలు అతుకోక్కవేమోనని భయంగా వుంది."

'సంతోషించాం కాని పుస్తకం విప్పి యిప్పటికైనా చదవండి-మరీ ఘంటలుగా మారక"

"చిత్రం స్వామీ-అడగ్గానే వరమిస్తే అన్నిసార్లు దేవుడి ముందర కెందుకెళ్తారు అమాయకప్రజలు?-ఈ ప్రకాశం చుట్టూ యీ రమాకాంతం యిన్ని పరిభ్రమణాలెందుకు చేస్తాడు?"

(ఇంకా వుంది)★

---

చేతుల్లో పెట్టి అమ్మిన సొమ్ము తెమ్మంది పులిగాడిని. సాయంత్రం వేళ మరో మూడు గంటలు రిక్షాలాగి మరో పదిరూపాయిలుసేకరించాడు పులిగాడు. లక్ష్మన్నతోపాటు రైలు ఎక్కాలని నిశ్చయించుకున్నారు రంగమ్మ, పులిగాడు. పులిగాడి సాహసానికి ఈరిగాడు నోరావలించాడు. కుర్రాడిలా పెద్దపట్నాలకు సంసారంతో పోతున్నాడని పులిగాడిని చూసి సోలయ్య లోలోపల దిగులు నొక్కుకుంటూ దిగ్భ్రమ చెందాడు. పులిగాడు తన నిశ్చయానికి తిరుగులేదని సవాలు చేశాడు.

ఆకాశంలో తెల్ల మేఘాలు దగ్గరగాజేరి తీర్చి దిద్దుకుని వెండికొండలా ఒక వైపున బారులుతీర్చి నిలుచున్నాయి. వెండి కొండ మీద నిలిచి విశ్రాంతి తీసుకోవాలన్నట్లు పక్షుల గుంపులు ఆకాశంలోకి ఎగురు...

(ఇంకా వుంది)★

---

కుట్టివాడు పుస్తకాన్ని ఒకదాన్ని నలిపేస్తూంటే వాళ్ళమ్మ అడిగింది. "అదేమిరా! పుస్తకాన్నలా నలిపేస్తావు?"

"మరి మేష్టారు నా పుస్తకం కొన్నది కొన్నట్టుంది, నువ్వేం చదవట్లేదని కోప్పడతారు."

# సుభద్రా సదన్

సౌభద్ర

(గతసంచిక తరువాయి)

ఒకరోజు ప్రకాశం, రమాకాంతం కళాశాలనుండి కలిసి వస్తున్నారు. ప్రకాశం తండ్రి దగ్గరనుండి టపాలో వచ్చిన ఉత్తరం విప్పిచదవసాగాడు.

క్షేమం. ది.........

చిరంజీవి ప్రకాశాన్ని, ......పురం

దీర్ఘాయువుగా దీవించి వ్రాయునది. నీవు వ్రాసిన ఉత్తరమందింది. ఇక్కడ అంతా క్షేమం. మీ అమ్మ విషయం, డాక్టరుగారు కూడా నీవు చెప్పినట్లే చెప్పారు.

ఇంతవరకూ మీ అమ్మకు నా జీవితంలో ఏమి సౌకర్యాలు కల్పించానో ఆకళించుకునే ఓపిక, తీరిక నాకు లేవు—నేను నాటకాల్లో వేషాలు వేస్తూ మీ అమ్మని నిర్లక్ష్యం చేశానని నువ్వు, మిగతావారు అనుకోవటం ఏమంత అసహజంకాదు. కానీ యీ పైమాట మీ అమ్మతో అంటే సమాధానం దొరుకుతుం దనుకుంటూ—వ్యక్తిగతంగా కొంత కాలంలో జీవితం ప్రారంభించబోయే నీకు యిది తెలియజేయడం అవసరం.

'ప్రేమంటే పదును' యెదుట—పెదవులు కదుపుకోవటం, కళ్ళలోకళ్ళతో చూచుకోవటం, ముఖమంతా వెకిలినవ్వులతో నింపుకోవటం కాదు. భాండం నిండుగా నీరుండే సమయాన వున్న బరువు, నీరు పంపివేసిన వ్యవధుండదు. ప్రేమ చాలా పవిత్రమైనది. బాహ్యదృగ్గోచరమైన ఒంపు సొంపులు, వయ్యారాలకు జనించేది ప్రేమకాదు, తృష్ణ—అంతరంగాల్లోనే అనురాగాలు పొందికగా వున్నాయి కూడా. నిత్యసేవాదరణాలవల్ల కలిగిన ప్రేమ శాశ్వతం—నేను భర్తగా మీ అమ్మకు సర్వవిధాలా తృప్తి నిచ్చానా అనే విచారణ చేయవలసిన అవసరం మీకు కనపడటం లేదు. నా బాధ్యతల నిర్వహణాలలో లోపం లేదని చెప్పలేను కాని మీ అమ్మను భార్యగా పొంది నేను మాత్రం సుఖపడుతున్నానని చెప్పగలను. ఇది కుమారుడవు కాబట్టి నీకు మాత్రమే చెప్పదగినది.

అమ్మ-దగ్గు, ఆయాసం గురించి—నాకు పనుల తొందర ఎక్కువగా వుంటోంది. నీ చదువుకి అప్పు యివ్వటమే కాక నాజీతం ఎక్కువ చేశారు బంగారయ్యగారు. ఆయనకు కూడా న్యాయం చేయాలి నేను. వినా యింటి పనులు కొన్ని-బరువులు మోయటం లాంటివి-భుజాన వేసుకుంటామని ప్రయత్నిస్తే మీ అమ్మ ఒప్పుకోవటం లేదు. నేను ప్రొద్దు నాకే వచ్చేదాకా భోజనానికి కూచునని కూర్చోవద్దని చెప్పినా వినిపించుకోలేదు. మార్గం కనపడక నాకోసం కూర్చున్న ఒకనాడు—భోజనం చేసేది లేదని భీష్మిస్తే, కళ్ళంతా నీళ్ళుచేసుకుని చివరికి—అంగీకరించింది. నా శక్తివంతవరకూ అలసట రాకుండా చూస్తాను.

ఇక—నీ అక్క మంగళాంబ—క్రొత్తయిల్లు కట్టుబడి వ్యవహారాలన్నీ దగ్గరుండి చూస్తూవుంది కాబట్టి 'రాలేనన్న' దని మన యింటిలో చాలాకాలం చదువుకోసం వున్న ఆమె కుమారుడూ వ్రాశాడు... నేను వ్రాయకపోతే నీకు మరోక విధంగా తోచవచ్చునని వాళ్ళకు వ్రాశాను. కాని, నాకే జవాబు వస్తుందని ముందే తెలుసు—నువ్వు చేసే ఉపకారం, మానవుడిగా జన్మించినందుకు నీ విధియని నిర్వర్తించాలి కాని ప్రతి ఫలాపేక్షతో చేయకూడదు. మీ అమ్మ నీ కాశీస్సులు తెలుపమంది.

'కిరీటి'

* * *

ప్రకాశం పక్కన నడుస్తున్న రమాకాంతం ముందు ఆగిన ప్రతిమను చూసి వెనక్కు తగ్గటం మొదలెటాడు. వీళ్ళకోసమే ప్రతిమ, ఆమెసహాధ్యాయినులు ఆగినట్లు తోచింది. ఉత్తరం చదవటం పూర్తిచేసిన ప్రకాశం రమాకాంతం తీరుచూసి,

"ఏం? అలా వెనకబడుతున్నావు? వడుకీ?" అన్నాడు.

"అబ్బెబ్బే...ఏం లేదు...మీ నాన్నగారు వ్రాశారా ఉత్తరం? మీ అమ్మగారు...కులాసాగా వున్నారా?" తడబడుతూ అడిగాడు రమాకాంతం.

"ఆ కులాసాగానే..."

"నమస్తే ప్రకాశంగారూ."

ప్రకాశం తలపైకెత్తి ప్రతిమను, ఆమె స్నేహితురాండ్రను చూసి "నమస్తే" అన్నాడు.

ప్రతిమ నేత్రాలు విస్ఫులింగాలను వెదజల్లుతున్నాయి. ఆమె చేతిలో ఏదో కాగితముంది. ప్రతిమను చూసిన రమాకాంతం ప్రకాశం వెనకకు జేరాడు.

"మీరు చాలా మంచివారని అభిప్రాయపడ్డాను యింతవరకూ. కాని, మీ విజ్ఞత, ఆదర్శము, ఆశయము గళమెత్తి యుగళగీతాలు పాడి, రంజింపజేయడంలోనూ, గొంతుకొండి ఊపిరి సలపకుండా ఊదరగొట్టి పరవశం చేయడంలో నేనసీ, మాటల్లో నయమూ, వినయమూ కనపరచి-మోసం చేయగలరని గ్రహించాను."

"అసలువిషయం చెప్పకుండా, అంత ఆగ్రహం చూపటం-అనుచిత మనుకుంటాను ప్రతిమాదేవీ." కోపంతో వణికిపోతున్న ప్రతిమతో అన్నాడు ప్రకాశం... రెండు గుటకలుమింగి జేబునుండి కర్చీఫ్ తీశాడు రమాకాంతం.

"విషయం చెప్పడమెందుకూ, ప్రత్యక్షంగా ప్రూఫ్ చూపవే ప్రతిమా!—హీరోకి" అందొక విద్యార్థిని.

"విషయమా?—మొన్న మీరు పొరపాటున లైబ్రరీలో నా పుస్తకం తీసుకువెళ్ళి, తిరిగి యీ ఉత్తరమందులో వుంచి పంపారు. గుర్తుందా? దీనినిబట్టి నా పుస్తకం మీరు తీసుకువెళ్ళటం, మీ పుస్తకం మరొకరు తీసుకెళ్ళడం-కావాలని చేసినపని తెలుస్తోంది.-ఒకసారి మీ ప్రజ్ఞ మీరువ్రాసిన ప్రేమలేఖ చూసుకుంటే తెలుస్తుంది." అని ప్రకాశంచేతికి చేతిలోని జాబందించింది.

ప్రకాశంలాడ్జి మిత్రులు మరికొందరు విద్యార్థులు

"ఏం జరిగిందంటూ" చుట్టూ జేరారు.

ఉత్తరంచదివి, రమాకాంతం వైపు చూశాడు ప్రకాశం. రమాకాంతం ఏదో మాట్లాడబోయి, గుటకలుమ్రింగి గుడ్లు మిటకరించాడు.

ఉత్తరాన్ని చింపివేసి, ప్రకాశం ప్రతిమ వంక చూస్తూ.

"చాలా విచారిస్తున్నాను. పొరపాటయ్యింది. ఇంకెప్పుడూ..." అంటూంటే-ప్రతిమ అందుకొని.

"ఇలాంటి బుద్ధితక్కువ పనులుచెయ్యను అనండి" అంది.

"ఆ...చెయ్యను' అంటూ ప్రకాశం తలవంచుకు వడిగా ముందుకు నడిచాడు. ఇదంతా చూస్తున్న రమాకాంతం, ప్రతిమతో ఏదో చెప్పబోయి, పెదవులు కదిలి-మాటరాక ప్రకాశాన్ననుసరించి వెళ్ళిపోయాడు.

"ఇదేమిటి! ప్రకాశం ఇలాచేస్తాడంటే

తమ్మిలేకుండా వున్నాను” అన్నాడు గుంపులోని విద్యార్థి.

“రూముకువెళ్ళి తెలుసుకుందాంపదండ”ని పరమేశం, విద్యార్థులూ ప్రకాశం వెళ్ళిన వైపు సాగారు.

“మేకతోలు కప్పుకున్న పులి...ఎవరు మాత్రం అనుకున్నారు” అందొక విద్యార్థిని.

“ఇంక చాలు — అతను తప్పొప్పుకున్నప్పుడు మనం మాట్లాడకూడదు—పదండి పోదాం” అని ప్రతిమ స్నేహితురాండ్రతో వెళ్ళిపోయింది.

గదికి చేరి ప్రకాశం బట్టలు మార్చుకుంటున్నాడు. తన్ననుసరించివస్తున్న రమాకాంతంతో, ఏమీమాట్లాడక మౌనంగా వుండిపోయాడు. రమాకాంతమే మెల్లిగా మాట్లాడాడు ప్రకాశంవెనక నుంచుని:

“క్షమించు ప్రకాశం—ఇంతవరకూ వస్తుందనుకోలేదు... నేనే రాశాను...ఆ ఉత్తరాన్ని—నిన్ను సాదరంగా చూడటం వల్ల, నువ్వంటే ప్రేమేమోనని...అలా వ్రాశాను—ఏడిపిద్దామని.”

“ఏడిపించిందిగా” కిటికీలోంచి బయటికి చూస్తూ అన్నాడు ప్రకాశం.

“కాదు”...

“ఏంకాదు? ఆడది నీవైపు స్నేహభావముతో చూచినంతమాత్రాన ప్రేమిస్తోందని నీ ఉద్దేశమా?...ఎందుకొచ్చాం ఇక్కడికి? ఏం చేస్తున్నాం అనే విచక్షణలేక, హావభావ చేష్టలకీ, దరహాసాలకీలొంగి నిత్యం అమ్మాయిలవెంట తిరగప్రయత్నించడానికీ-ఏడిపించడంలో ఆనంద మనుభవించడానికి సిగ్గురావటంలేదూ నీకు? — అది నీ దౌర్భాగ్యంకాదూ?—

ఏం? ఆడదంటే అంత తేలికా? – ‘అబ’లని అనుకున్నావా ఆమెని? ఒక్క ఆపది-కోడువెంట నిలబడి, విజృంభిస్తే...జవాబు చెప్పలేక గుడ్లు తేలవేశావే?...


జరిగిందేదో జరిగిందికాని—ఎవరికీ చెప్పక యింకిలాంటిపనులకు దిగక, హాయిగా చదువుకో” హితబోధచేశాడు ప్రకాశం.

“నే నప్పుడే అనుమానించాను ప్రకాశం, ఈపని నీదికాదనీ, మన ప్రబుద్ధుడి దనీనూ” గదిలో మిత్రులతో ప్రవేశిస్తూ అన్నాడు పరమేశం.

అప్పటికే దిగాలుగా, ఒళ్ళంతా చెమట పట్టి, ఖిన్నవదనుడై కూర్చున్నాడు రమాకాంతం.

“మీ కందరికీ నామీదవున్న ప్రేమ నాకు తెలుసు. ఇప్పటికే జరిగినదానికి రమాకాంతం చాలా బాధపడుతున్నాడు-ఇంకా బాధపెట్టకండి.” ప్రకాశం అందర్నీ ఎవరి గదులకు వాళ్ళను పంపేసి స్నానానికి వెళ్ళాడు.

స్నానంచేసి వచ్చేప్పటికి రమాకాంతం కనపడలేదు. అలవాటు ప్రకారం బీచికి వెళ్ళాలనుకున్నాడు ప్రకాశం. రాత్రి తొమ్మిదిగంటలయ్యింది. ప్రకాశం తన గదిలో చదువుకుంటున్నాడు. వైశ్యాహాస్టలు పూలచెట్లనించి సుగంధాన్ని మోసుకువచ్చి అందిస్తోంది మందపవనం. వైశ్యాహాస్టలు ముందు ఆవరణలో పార్కు, అందు కూర్చొనే బెంచీలు, చదువుకోడానికి విద్యుద్దీపాలు అమర్చబడి అందంగావుంది. అక్కడక్కడ కూర్చొని చదువుకుంటున్న విద్యార్థులు, గేటుతలుపుల ‘కిర్రు’మన్న శబ్దానికి తలలెత్తారు. లోపలకు వస్తున్న ప్రతిమను చూసి ఆశ్చర్యపోయి వరుసగా అందరూ నిలబడ్డారు నిలువుగుడ్లతో ఆమె అందానికో, మరొక ప్రమాదాన్ననుమానించో! ఒకసారి



# ★ సుభద్రాసదన్ ★

నిశ్చలంగా నిలబడి-ఎవరికోసమో – అందరినీ చూసింది ప్రతిమ. ఆమె వెనుక రమాకాంతం వున్నాడు. రమాకాంతం చెప్పినట్లు ప్రకాశం గదిద్వారంవద్దకువెళ్ళి నిలబడింది. ప్రకాశం చదువుతున్న పుస్తకంలో 'ఊపిరితిత్తుల' పటం వుంది. దీక్షగా చదువుతున్న అతని నిశ్చింతను భంగపరుస్తూ,

"ప్రకాశంగారూ!" అంది.

ఏదో లోకంలో వున్నట్లు నెమ్మదిగా తలపైకెత్తి ప్రతిమను చూచి చటుక్కున

"మీరా!" అంటూ లేచి నిలబడ్డాడు ప్రకాశం.

"అవును"అంది ప్రతిమ తలక్రిందికి దించుకుంటూ.

"ఏం ఇంకా ఏమైనా అడగడం మరచిపోయారా? పొరపాటు జరిగిందని ఒప్పుకున్నానుగా-క్షమాపణ-"

క్షమాపణ చెప్పుకోవడానికే వచ్చాను ప్రకాశంగారూ...నిజం తెలియక, తొందరపడి-మిమ్మల్ని నవసరంగా మాటలనేశాను. ఆ దస్తూరి తనదని రమాకాంతంగారు చెప్పారు-చేసిన తప్పుకు క్షమాపణ చెప్దామని వచ్చాను." ప్రతిమ ముఖమంతా చిరుచెమటలు కమ్మాయి. ఒంటిని నగలేమీ లేకపోయినా సౌందర్యాన్ని చల్లతో వున్నదామె. పచ్చని ఆమె చేతిగాజులమీద విద్యుత్కాంతులు పడి మిలమిలమన్నాయి.

"దానికింత రాత్రివేళ, యిక్కడికి రావాలా?"

"నడిరోడ్డుమీద మిమ్మల్ని మాటలన్న దానికంటే, యిదేమీ అపసవ్యంకాదని తోచింది...అదీకాక...మీ మిత్రులందరి ఎదుటా మిమ్మల్నవమానించాను...మళ్ళీ వారి ఎదుటే యీ నిజం తెలియజేయాలనే నిశ్చయంతో వచ్చాను." పరమేశం చిరునవ్వు నవ్వాడు. మిగతా విద్యార్థి మిత్రుల ముఖాలు వికసించాయి.

"ప్రకాశం, ప్రతిమాదేవీ! మీరిద్దరూ ముందు నన్ను క్షమించాలి" అన్నాడు వెనుక నిలబడివున్న రమాకాంతం.

"దీనికింత రభస జరగడం ఏమీ బాగా లేదు ప్రతిమాదేవీ! ఆవేళ, కాకిపోలు చెరుకు దారితీస్తాయని నాకు తెలుసు-అందుకే-రమాకాంతమైనా, చేసినా ఒకచేవనే వుద్దేశంతో క్షమాపణ కోరాను...నా కెవరిపట్లా వైమనస్యం లేదు. మీరింక చింతించకండి." అని ప్రకాశం ఉపశమన వాక్యాలు పలికాడు.

ప్రతిమ వెళ్ళిపోయిన తర్వాత

"ఒక అందమైన, కాకుమారివంటి అమ్మాయి మన హాస్టలుకు వచ్చి, యిలా మాట్లాడ్డం చరిత్రలో యిదే ప్రథమం" అన్నాడు పరమేశం.

"చాలా వెధవపని చేశానురా నేను" అన్నాడు దీనంగా రమాకాంతం.

"ఒరే! నువ్వలాంటి పని చెయ్యకపోతే, ఆ సుకుమారి మన ప్రకాశంముందు మోకరించి తన కోమలకరకమలాలు – అలా ముకుళించేదా? మన ప్రకాశాని కింత పేరొచ్చేదా? కాళిదాసూ-లే. నాన్నా – లేచి, ముఖం కడుక్కుని, కాంటీనుకి వెళ్ళి బువ్వ తిను." అన్నాడు పరమేశం.

ప్రకాశం రమాకాంతం భుజంమీద చేయి వేసి 'కాంటీను'వైపు నడిపించుకుపోయాడు.

కింగ్ జార్జిహాస్పిటలులో 'ఆ సమ'రోగుల్ని ప్రతిమ, ప్రకాశం పరీక్షిస్తున్నారు. ప్రొఫెసర్ని కోరి యీ వార్డుకి వేయించుకున్నాడు ప్రకాశం.

ప్రకాశాన్నవమానించినప్పటినుంచీ ప్రతిమ అతనిని ప్రత్యేకశ్రద్ధతో పరికిస్తూంది.

మొదటిసారిగా ప్రార్థనగీతంపాడడానికి-తనను కాదని, విద్యార్థులందరూ, అతనే వుండాలని స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో పట్టుపట్టినప్పుడు తనకు యీర్ష్య జనించినమాట వాస్తవమే. కాని యీ విషా

దాన్ని యిద్దరికీ అవకాశమిచ్చి పరిష్కరించాడు ప్రిన్సిపాలు. తనకు గొప్పగా పాడగలననే గర్వంలేదు. ఐనా కాలేజీలో తనే మధురంగా పాడగలదని చాలామంది శ్లాఘించారు; కళాశాలలో చేరిన రెండుసంవత్సరాలవరకూ ప్రకాశం పాడగలడనే తెలియదు తనకు. తను ముందు పాడినతర్వాత ప్రకాశం పాడాడు. ఎందుకో-తనకాపాటలో, పాడిన తీరులో, అధిక్యత కనపడింది. "మీరు పాడతారనే తెలియదండి. చాలా బాగా పాడారూ. అని తానంటే — పాట, శిల్పం, చిత్రలేఖనం - ఇవన్నీ మానసికంగా వ్యథ చెందుతున్నప్పుడు ఉపశమనాలుగాపనిచేసి శ్రమ పోగొడ్తాయి. తృప్తిని, ఆనందాన్ని యిస్తాయి. నేను వాటిని కాకోసమే ఆరాధించుకుంటా" నన్నాడు. కళలనేవి మనిషికెంతవరకూ ఉపయోగిస్తాయో తెలియజేశాడు.

తర్వాత కాలేజీ సమావేశాల్లో చాలాసార్లు అతని వాక్పటిమకూడా తెలిసిందామెకు. మితభాషి. ఏదో ఆలోచిస్తూ వుండేవి కళ్ళు. ముఖంలో గంభీరత ప్రస్ఫుటమయ్యేది. తరువాత క్లాసులో మంచి మార్కులు రావడంతో అతనిపట్ల గౌరవభావ మేర్పడింది.

రమాకాంతం చేసిన పనితో తనకు ప్రకాశంపట్లవున్న గౌరవం పెరిగింది, యీ వినంగా పైకి పెద్దమనిషిలా కనిపిస్తూ ఇలాటి పనులు చేస్తున్నందుకు పాఠం చెప్పాలని బుద్ధి పుట్టింది. పాపం! మనుషుల్లోఅరుదుగా వుండే సహనం, సమ్యగ్విచారణ అతనిలోవుండి తన మాటలు భరించి వెళ్ళిపోయాడు! తరువాత క్షమాపణ చెప్పుకొన్నా తన కావిషయం గుర్తుకొచ్చినప్పుడల్లా వేదన చెందేది.

ప్రకాశం రోగిని స్టెతస్కోపుతో పరీక్షించి ఛార్టులో మార్కు చేస్తున్నాడు. దూరాన హోటలునుండి "నీ వుండేదా కొండపై" అనే క్రొత్తసంగీతం వినబడుతూంది.

"ఇంకేమీ కాంప్లికేషన్స్ లేవుకదూ ప్రకాశంగారూ?" అంది ప్రతిమ.

"ఏంలేవు" అన్నాడు ప్రకాశం చార్టు గోడకు తగిలిస్తూ.

"మిమ్మల్ని చాలాసార్లు అడగాలను కున్నాను. మీ రెప్పుడూ యీవ్యాధిపట్ల ఎక్కువశ్రద్ధ చూపుతారెం?" ఆసక్తి కనబరుస్తూ అడిగింది ప్రతిమ.

ప్రకాశం రుమాలతో ముఖం తుడుచుకుంటూ చిరునవ్వు నవ్వాడు.

"మీకు లెటరొచ్చింది సార్." హాస్టలు వర్రవాడు ప్రకాశాని కొక ఉత్తరమందించి వెళ్ళిపోయాడు.

"మీరు మూడో నెంబరు బెడ్ చూస్తూ

---

నాన్నగారు రాగానే ఆ ముగ్గురు అబ్బాయిలూ ఆయన చుట్టూ మూగి తాము చేసిన పనులను చెప్తున్నారు.

ఒక అబ్బాయి: "నాన్నా నేను కప్పులుకడిగాను"అన్నాడు.

రెండో వాడు: "నాన్నగారూ! నేను వాటిని తుడిచానండి" అన్నాడు.

ఆఖరివాడు ఏమి మాట్లాడలేదు. "ఏంరా! పలుకవేంటి? నువ్వేంచేశావు?" అన్నాడు.

వాడు బుర్ర గోక్కుంటూ "మరే! నేను ముక్కలుఏరాను" అన్నాడు.

ఎస్. అబ్దుల్‌హఫీజ్,
హైదరాబాదు.

వుండండి. నేనీ ఉత్తరం చదివి వస్తాను" అని ఉత్తరం విప్పాడు ప్రకాశం.

"మీరెక్కడుంటే అక్కడికు ఉత్తరాలు వచ్చే ఏర్పాటు చేసుకున్నారే!" అంటూ ప్రతిమ రోగివద్దకు బయలుదేరింది. ఆ రోగి 'ఖంగు' 'ఖంగు'మనే దగ్గు ప్రకాశం చెవుల్లో ధ్వనిస్తూంటే ఉత్తరం విప్పాడు.

ది..........

ప్రియమైన ప్రకాశానికి, ......పురం

నీ ముద్దుక్రిష్ణ శుభాకాంక్షలు. నీ చదువు బాగా సాగుతోందని, నాల్గవ సంవత్సరం పరీక్షలలో గత సంవత్సరాల మాదిరే ఘన విజయం సాధిస్తావని ఆశిస్తా.

ఈ మధ్యనే మీ నాన్నగారి మిత్రుని నాటకంలో నటులందరూ మీ నాన్నగారు చెప్పినా, ఒక్కొక్కరే 'నేనొక్కడినే' అనుకుంటూ మీ అమ్మగారి చేతి ప్రసాదం పదిరోజులపాటు తినివెళ్ళారు. మీ నాన్నగారి మిత్రుడి గృహంలో ఖర్చు, చాకిరీ తగ్గింది. ప్రతుకిచ్చిన మాతృమూర్తిని చిన్నతనంలోనే కోల్పోయిన దౌర్భాగ్యుణ్ణి నేను. నీ మైత్రిలో ఎంత విలువ వున్నదో నాకు తెలియదు గాని, మీ అమ్మగారి ప్రేమలో నా జీవం వచ్చినప్పటినుంచీ మా అమ్మను గుర్తించగలిగాను— మీ అమ్మగారి దగ్గు, ఆయాసం మళ్ళీ మామూలుగా వచ్చాయి. నేను బాధపడటమే తప్ప ఏం చేయగలను?

ఈ విషయాలు చూసి ధైర్యం కోల్పోవటం విజ్ఞతి అనిపించుకోదు. నేను మీ యింటికి వెళ్ళినప్పుడు — "మా ప్రకాశం డాక్టరై, నా వ్యాధి కుదురుస్తాడు ముద్దూ! మా పిచ్చినాన్న చేతిలోకాని నాకు సుఖముండదు" అంటూవుంటారు. అటు ఆత్మవిశ్వాసంతో మాతృదేవతని మనసులో వుంచుకొని చదువు సాగించు. నీ జీవితం సార్థకమవాలంటే అమ్మగారి ఆశయం సఫలం కావాలి.

ఇక నావిషయం— మొన్ననే ఏలూరు వెళ్ళి ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజ్ ఆఫీసులో పేరు రిజిష్టరు చేయించాను. అక్కడి ప్రచురణలు చూస్తే కళ్ళు చెదిరిపోతాయి—కాని వేలకు వేలు రోజూ ఉద్యోగం కావాలని వస్తున్నారు. ఎంతమందికి ప్రభుత్వం ఉద్యోగాలిస్తుందో తెలియదు.—

ప్రజల ప్రగతికి పంచవర్ష ప్రణాళికలున్నాయి పంచ, పంచవర్షాలు మాత్రం ప్రగతిని, ప్రణాళికల్ని నవకాగితాలమీగ వదిలి ముందుకు నడుస్తున్నాయి—సరే. నా యీ ఏడుపు సదా మామూలే. దినికేమి లే—

మీ అమ్మగారి విషయంలో డాక్టరుగారికి నీవు పంపేసలహాలు ఉపయోగకరంగా వుంటున్నాయన్నారు. ఉత్తరాలు వ్రాస్తూ వుండు. ధైర్యం కోల్పోకు. సంగతులింతే.

నీ ముద్దు క్రిష్ణ."

అమ్మకు మళ్ళీ తిరగబెట్టిందన్న మాట. అసలే రక్తంలేని శరీరం—ప్రకాశం గుండె దడదడలాడింది. నుదుటను పట్టిన చెమటను తుడుచుకుంటూ, తడియారిన పెదవుల్ని నాలుకతో తడుపుకుంటూ తల పైకెత్తేడు. చేతులు తువ్వాలతో తుడుచుకుంటూ వచ్చింది ప్రతిమ.

"ఆ సెంబరు కేసు టేం జరస్ గా వుంది ప్రకాశంగారూ."

"ఏం?"

"అతనికి యీ దగ్గు, ఆయాసం నాలుగు సంవత్సరాలనుండీ వుందట."

ప్రకాశం ప్రతిమ చెప్పినదానికి "ఊఁ" కొడుతున్నాడు.

"పగలంతా ఆఫీసులో పని. రాత్రులు రోగంతో నిద్రపుండేది కాదు. నారానికి కనీసం నాల్గురోజులయినా రాత్రులు పని చేసేవాడట."

ప్రకాశం చొక్కా చెమటతో తడిసిపోయింది.

"రెవెన్యూ డిపార్టుమెంటు గుమాస్తా. విశ్రాంతికోసం పెట్టిన సెలవంతా అయిపోయింది. సెలవు పెట్టినా అధికారుల భయం కొద్దీ ఆఫీసుకు వచ్చి పనిచేయవలసి వచ్చేదట. పనెక్కువ, జీతం తక్కువ—అది రాష్ట్రప్రభుత్వ దాక్షిణ్యమనుకోండి. ఊపిరితిత్తులు బాగా పాడయ్యాయి."

"ఊఁ" అన్నారు నీరసంగా ప్రకాశం.




చిత్రం: బి. వి. సత్యమూర్తి, రామచంద్రపురం.

చేతులో వున్న ఉత్తరం చేతి వణుకుకు కదులుతూ వుంది.

"క్షేమంలో బడి పడుతూ వుంది. లాభం లేదు అన్నాడట డాక్టరు నవ్వుతో పాపం! ఆయనకు ముగ్గురు పెళ్ళి కావలసిన ఆడపిల్లలు—యిద్దరు చదువుకునే మొగపిల్లలు—సంసారసాగరని సముద్రంలో ముంచేస్తాడన్న మాట."

ప్రకాశం చేతులు, కాళ్ళు వణుకుతూ లేచాడు.

"ఫరవాలేదు...... నేను...... క్యూర్ .....చేస్తాను.... చేయ...గలను.... ప్రతిమా!" ముచ్చెమటలు పోశాయి. పెదవులు మాత్రం కదులుతున్నాయి. అడుగు ముందుకు వెయ్యబోయి పడిపోయాడు ప్రకాశం.

"మిస్టర్ ప్రకాశం!" అంటూ పడిపోయే ప్రకాశాన్ని పట్టుకుంది ప్రతిమ. దూరాన వున్న నర్సు గ్లాసులో నీళ్ళతో పరుగున వచ్చింది. పరుపులమీద నుండి రోగులు ఆదుర్దాగా లేచి కూర్చున్నారు.

ప్రకాశం కళ్ళు తెరచాడు. ఖంగుమని సెంబరు 8 రోగి దగ్గు వినిపిస్తూ వుంది. ఈ లోగా నర్సు కాఫీ పట్టుకువచ్చింది. ప్రతిమ కాఫీ పట్టించింది ప్రకాశానికి.

"వెరీసారీ. మీకు చాలా శ్రమయిచ్చాను ప్రతిమా!" అన్నాడు నీరసంగా ప్రకాశం.

"ఏమీ శ్రమలేదు.—వర్డ్స్! నేను విరిని లాడ్జిలో దిగవిడిచి వెళ్తాను. డాక్టరుగారితో చెప్పా."

"నో నో. అవసరంలేదు ప్రతిమా!" వాదించాడు ప్రకాశం.

"అదేం వీల్లేదండీ!—మీరు నా మాట వినాల్సిందే."

జట్కాలో అంది ప్రతిమ.

"అంత సెర్వస్ వీక్ నెస్ వచ్చిందేమిటి మీకు?"

"మీరు యిందాక అడిగారు — ఎందుకు— ఆస్త్మ పేషెంట్సంటే యింత శ్రద్ధా అని. ....ఈ ఉత్తరం చూడండి— తెలుస్తుంది." ముద్దుక్రిష్ణ వ్రాసిన జాబందించాడు.

"అమ్మకు కూడా నాల్గు సంవత్సరాల నుండీ యీ వ్యాధి వుంది. ఆమె కూడా యింటెడు పనీ భరిస్తూ వుంటుంది."

ఉత్తరం చదివి ఒక్క నిట్టూర్పు విడిచింది ప్రతిమ.

"నేను డాక్టరీ చదవటానికిదొక కారణం ప్రతిమాదేవీ! ....మా అమ్మ వ్యాధి నయం చేయాలి. — కానీ మీకు చాలా శ్రమ యిచ్చానీ రోజు. నాకే సిగ్గువేస్తూ వుంది." అన్నాడు ప్రకాశం.

"ఏం లేదు. ఈ మాత్రానికేనా?— మీకు మీ అమ్మగారిపై వుండే ప్రేమవల్ల చైతన్యం లేకుండా పడిపోయారు. దిగులు పడకండి. ఆమెకి తప్పక నయమౌతుంది."

ప్రకాశాన్ని హాస్టలువద్ద దింపి తనగదికి వెళ్ళిపోయింది ప్రతిమ. (ఇంకావుంది)

# సుభద్రా సదన్

## సౌభద్ర

(గతసంచిక తరువాయి)

ప్రకాశం ఐదవసంవత్సరం పరీక్ష లయిపోయాయి. అన్ని ప్రశ్నాపత్రాలు బాగా వ్రాశాడు.

మద్రాసు పోయే మెయిలు నాల్గవ ప్లాటుఫారంమీద నిలబడి వుంది. తినుబండారాలమ్మేవాళ్ళు వాటి పేర్లకు కొత్త ధ్వనులిచ్చి పలుకుతున్నారు. టీడిపప్పువాడు 'టేడిటిప్' అంటున్నాడు. టీడ తీసుకుని వేడినీళ్ళని 'టీ' గా అమ్ముతున్నాడు రైల్వే టీ స్టాల్ వాడు. రైల్వే గుమాస్తాలు, టిక్కెట్టులేకుండా ప్రయాణించే ముష్టివాళ్ళు, ప్లాటుఫారాలు పడకగా వుంచుకునే కుష్ఠువాళ్ళు వీళ్ళతో నిండివుంది ప్లాటుఫారం.

'హలో! ప్రతిమా - మీరుకూడా వస్తున్నారా యీ బండికి?'

'అవును మిస్టర్ ప్రకాశం! మీరూ యీ బండికే ప్రయాణమౌతున్నారని చెప్పారుగా నిన్న?'

ప్రతిమసామానులు బండిలో వుంచడానికి సాయంచేశాడు ప్రకాశం. ప్రకాశం ప్రతిమలను సాగనంపటానికి వారి మిత్రులు కొంతమంది స్టేషనుకు వచ్చారు. సరిగా రైలు బయలుదేరబోయే సమయానికి రమాకాంతం చెమటలు కక్కుతూ రెండు పూలదండలు పట్టుకువచ్చి ఒకటి ప్రకాశం మెడలోవేసి మరొకటి ప్రతిమ చేతికిచ్చాడు.

"ఏమిటీ పిచ్చిపని రమాకాంతం!"

"నీకు తెలియదులే ప్రకాశం! చాలా ఉత్కృష్టమైన ఉద్దేశంతో తెచ్చానివి,—నేను రేపు బండికి వెళ్ళిపోతాను. నువ్వు వెళ్ళగానే మీ అమ్మగారి ఆరోగ్యం బాగున్నట్లు ఉత్తరం వ్రాయి." ప్రకాశం చేతులు ఆప్యాయంగా పట్టుకుని అన్నాడు రమాకాంతం. "ఐదు సంవత్సరాలు అన్యోన్యంగా మసిలాము. విడిచివెళ్ళిపోతూవుంటే దిగులుగావుంది ప్రకాశం. మనకింక విద్యార్థి దశ దాటి, బాధ్యత శికలను చుట్టుకుంటున్నందుకేదో భయంగావుంది."

"రైళ్లు స్టేషనులో ఆగేప్పుడు యాత్రికులు దిగుతూ వుంటారు. అయినా ఆ కించిత్ కాలంలో జరిగిన సాంగత్యం-వియోగంలో విషాదం తోపింపచేస్తుంది. రైలు మాత్రం తన యాత్ర సాగిస్తూవుంటుంది" నిట్టూర్పు విడుస్తూ అన్నాడు ప్రకాశం. "జీవనయాత్రా అంతే రమాకాంతం-ఇలాటివి మనం భరించడానికి సిద్ధంగావుండాలి."

పెద్ద హోరుతో అదిరి విడిచి, బయలుదేర సిద్ధమైంది యింజను. గార్డు యీలవేశాడు. రైలు కదిలింది.

ప్రతిమా ప్రకాశాలవద్ద సెలవు తీసుకున్నారు వరమేశం వగైరా మిత్రులు.

కనబడే కాల్టెక్స్ రిఫైనరి, హిందుస్తాన్ షిప్‌యార్డు, పోర్టు దూరం కాసాగాయి. అంతర్జాతీయ ఖ్యాతిగల యీ విశాఖపట్టణం ప్రత్యక్షంగా లోపభూయిష్టమైవుంది.

విదేశీయుల తాకిడి ఎక్కువ కావటంవల్ల హోటళ్ళు, భోజనం అన్నీ ధర లెక్కువ. సామాన్యమానవుడు గంజితాగి గాబర్డీను పాంటు ధరిస్తాడు-రోడ్లమధ్య మురుగు కాల్వలు ప్రవహిస్తూంటాయి. సముద్రపు టొడ్డు బీచ్ ఒక పాకీదొడ్డి. అరవ కుష్టు రోగులు, ముష్టివారు బిచ్చంకోసం ప్రజల నడ్డగించి రోడ్లమీద విచ్చలవిడిగా నడుస్తారు. విశాఖపట్నంవాసులకు యిరుగుపొరుగులు తెలియనంత అనైక్యత.

అపఖ్యాతి అధికంగాకల విశాఖపట్నం క్రమంగా దూరానకొండల్లోకలిసిపోయింది.

టెలిగ్రాఫ్ స్తంభాలు, పొలాలు వేగంగా వెనక్కు వెళ్ళిపోతున్నాయి. ప్రకాశం కిటికీలోనుండి ప్రకృతినిచూస్తూ ఆలోచిస్తున్నాడు.

Mayor of Castor Bridge చదువుతున్న ప్రతిమ తలెత్తిచూసి ప్రకాశాన్ని పలుకరించింది.

"మీ మనవప్పాటే యింటికి వెళ్ళిపోయినట్లుందే ప్రకాశంగారూ?"

"అవును ప్రతిమాదేవి వెళ్ళిపోయింది. చాలాకాల మయ్యింది అమ్మనుచూసి. మీకు వింతగా వుంటుందేమో ప్రతిమాదేవి! ఒక్కసారి మనసారా అమ్మ తన కోమలకరంతో తలనిమిరితే నా మనస్సు తృప్తితో నిండిపోతుంది—మంచి మందులు తీసుకు వెళ్తున్నాగా- యీ అవకాశంకోసం ఎన్నాళ్ళు నిరీక్షించాన్నేను!— మా అమ్మ ఆరోగ్యం యిక నేనే చూసుకుంటాను. బ్రతుకిచ్చి, మనసిచ్చి, మనిషిగాచేసిన మా అమ్మకు సేవ చేసుకుంటాను."

"మీ నాన్నగారికింక విశ్రాంతి నివ్వాలి మీరు"

"నిజం—ప్రతినిముషం విలువకట్టి కొడుకుని చదివించు కున్నారాయన—ఎందుకో—యీ రోజు అంతా మీతో చెప్పాలనిపిస్తూ వుంది. వాళ్ళిద్దరి సేవా చేసుకోవటమే నా జీవిత పరమావధి—అంతకుమించి నేను కోరే సుఖమేదీ లేదీ ప్రపంచంలో" పెద్ద చప్పుడు చేసుకుంటూ చిన్నస్టేషను దాటిపోతూంది మెయిలు.

"ఇదుగో ప్రతిమాదేవీ! ఈ బట్టలు చూడండి—నేను విద్యార్థిగావుండి కూడబెట్టిన డబ్బుతో నా జీవితంలో మొదటిసారిగా పెద్దవిలువకు నా తలిదండ్రులకు బట్టలు కొన్నాను." కళ్ళుచెదరే చీర, రవికలగుడ్డ, సిల్కు కండువా, పంచె!—పెట్టెలోనుంచి తీసి ప్రతిమకు చూపాడు ప్రకాశం. వాని అడుగున పరీక్షలకు ముందు తనకు తండ్రివ్రాసిన ఉత్తరం కనపడింది. అదితీశాడు ప్రకాశం.


"చాలా బాగున్నాయండి. మీ తలిదండ్రులు చాలా అదృష్టవంతులు" అంది ప్రతిమ చిరునవ్వు నవ్వుతూ.

"ఏమిటో నా విషయాలు చెప్పి విసిగిస్తున్నాను కాని మిమ్మల్నేమీ అడగటంలేదు" అన్నాడు ప్రకాశం—ఉత్తరం పైనవుంచి బట్టలు లోపలపెడుతూ.

"నావిషయాని కేముంది. అంత వింత, ఉత్సాహం—ఏమీ లేవు. కాని యీ పట్నవాసం వదలి పల్లెలకు పోవాలని వుంది ప్రకాశంగారూ!"

"అంటే?"

"మనం ప్రతి చోటా చూస్తున్నాము. సామాన్యమానవుణ్ణి, బీదల్ని పీడిస్తూ పట్టాలు పుచ్చుకున్న డాక్టర్లు చేసే వైద్యం. పైగా పట్టాలు మురికి, మోసం, అన్యాయం—వీటితో నిండి అసహ్యాన్ని కలిగిస్తున్నాయి




నాకు. అవన్నీ మక్కు లోకలు—పల్లెలయినా బాగుచేసి, అక్కడి ప్రజల ఆరోగ్యం బాగుచేస్తే దేశసేవ చేసినట్లయినా వుంటుందని నా వుద్దేశం" అంది ప్రతిమ.

"అభినందనలు, చాలా మంచి ఊహ" అన్నాడు ప్రకాశం.

ఎంత ఉన్నత భావాలు! భావాల కనుగుణంగానే సౌందర్యం! తన పరీక్షలకు ముందు తండ్రి వ్రాశాడు—"

"అమ్మకు కులాసాగావుంది. నిన్ను చూడాలని వున్నదంటూ వుంది. ఇంకో రెండు నెలలవరకూ ఆమె పూర్తిగా పడక మీదే విశ్రాంతి తీసుకోవాలట. ముద్దుక్రిష్ణ రోజూ వచ్చి నీకు బదులుగా కబురు చెప్తూ వుంటాడు. నీ చేతిమందు త్రాగితేనే తిరిగి ఆరోగ్యవంతురాలనవుతానంటూ వుంటుంది. అంత నీరసంగావున్నా — నీ గది, పుస్తకాలు, ముద్దుక్రిష్ణసాయంతో సద్దుతూ వుంటుంది. 'డాక్టరు బాబు' గది శుభ్రంగా వుండాలట.

నేను బంధువులకు చేసిన సహాయం వ్యర్థమయ్యింది. కాని మీ అమ్మ సహాయము పొందిన యిరుగుపొరుగు లందరూ అనుక్షణమూ వచ్చి ఏదో పనిచేసిపెట్టి పోతూ వుంటారు. వారిలో ఒకరికి మరొకరితో విరోధం. అయినా మీ అమ్మంటే మహా ప్రేమ. గుడ్డిపోలయ్య మొదలైన ఆమె పోషితులందరూ 'మా లచ్చిమ'ని కీర్తిస్తూ వుంటారు. మీ అమ్మ సౌశీల్యం నేను వర్ణిస్తున్నాను. చూడు మీ అమ్మ గొప్ప—! ఇవన్నీ వేరు — ప్రతి రోజూ తెల్లవారు జామున రెండు చేతులు నా పాదాల్ని స్పృశిస్తూవుంటాయి. కనులు విప్పి చూశాను—మీ అమ్మ నా పాదాలు కనుల కద్దుకుంటూవుంది. అప్పుడు మీ అమ్మలో భగవంతుణ్ణి చూశాను. భగవంతుడంటే వ్యక్తిలోని కారుణ్యమనే నా వుద్దేశం. నేను గ్రహించాను ప్రకాశం—మీ అమ్మ విలువ నాకన్న ముందు నీవే గుర్తించావని—

నేనేమైనా అన్యాయం చేశానేమోనని చాలాసార్లు చింతించేవాడిని. ఒక రోజు అడిగాను దగ్గరకూర్చుని. 'నీకు నేనేమీ సుఖం కలిగించలేకపోయాను. ఏమైనా చేయుగలనా?" అని.


"మీరలాంటివిదిగులు పెట్టుకోకండి. నేను అన్ని సౌకర్యాలూ పొందాను. జీవితంలో నాకింక కోరికలేమీలేవు." అంది. భగవంతుడికి నేను నమస్కారం చేశాను.

నీ పరీక్షలైరాగానే పెళ్ళి చేసెయ్యాలని పట్టుబడుతూ వుంది. అమ్మాయికూడ పెద్ద చదువు చదువుతూందట. ఇది బంగారయ్యగారు చూసిన సంబంధం. అమ్మాయి ఫోటో చూపాను మీ అమ్మకు. నన్ను దగ్గరకు పిలిచి.

"ఈ అమ్మాయిని మీరు మన ప్రకాశానికిచ్చి తప్పక పెళ్ళిచేయూ"లంది నేను ఫోటో చూశాను—మీఅమ్మ తన కుమారుడికొక దేవకన్య నేరుకుంది! బహుశా—నువ్వింతవరకూ అంత అందమైన అమ్మాయిని చూసివుండవు. మనసుకూడా అందమైనదికావాలని ప్రార్థించాను భగవంతుణ్ణి. ఆ అమ్మాయికూడా విశాఖపట్నంలోనే చదువుతోందట. ఆమెకు వాళ్ళవాళ్ళు మన సంబంధం గురించి వ్రాశారు.

మీ అమ్మ నీ రాకతో పూర్తి ఆరోగ్యం

# మీరు తెలుసుకోవడం మంచిది



దాంపత్య సుఖాలు అనుభవించుచునూడ, అపరేషను మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు కనిపెట్టిన నవీనమైన 31 మార్గాలు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనప్పుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా ఎక్కువ ఖర్చు లేకుండా పెంచే మార్గాలు, అవసరమైన బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఏ. గారు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం మీరు చదివి తీరవలసిన పుస్తకం. వెల రు. 8-50. పోస్టు ఖర్చులు ఉచితం. మూర్తి & వినాయకం, 88, పీటర్సు రోడ్డు, మద్రాసు-14కు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒక పుస్తకం వి. పి. ద్వారా పంపబడును.

# ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

## వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు.

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచిలు, ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి . 712, సెంట్రల్ బ్యాంకు బిల్డింగ్స్.
సికింద్రాబాదు బ్రాంచి : 7-2-148 హిస్సామ్‌గంజ్ పాత పోలీసుస్టేషను ఎదుట.

**PAKCO** ప్యాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును.



* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు

మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు.

Grams: "LAMP" **K. S. SHIVJI & CO.,** (Estd. 1903)
Phone: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1


# సుభద్రా సదన్

...కోరి మమ్మల్నందర్నీ సంతోషపెడుతుందనుకుంటాను.

నాకు పనిమీద విసుగు, విశ్రాంతి మీద భ్రాంతి పుట్టాయి. నీవు అన్నివిధాలా తృప్తినిస్తావని ఆశిస్తున్నా. బంగారయ్య గారు నా ఉత్తరంలోనే నీ కోర్కెలు తెలుపుతున్నారు.

—కిరీటి—"

అమ్మాయి విశాఖపట్నంలోనే చదువుతోందట. సుందరట! ప్రతిమకంటె సౌందర్యవతా!! ఒకవేళ—ప్రతిమే నేమో! బంగారు రంగు చేతులు! ఆమె శస్త్ర చికిత్స చేసేప్పుడు తదేకదృష్టితో చూశాడు. ప్రతిమ తన అర్ధాంగి అయితే ఎంత బాగుండును! ఇద్దరూ కలిసి ప్రాక్టీసు పెట్టవచ్చు. తనతల్లి అన్నివిధాలా సుఖిస్తుంది. ఏ శిల్పి చెక్కి జీవం పోశాడీ విగ్రహానికి! తనూ, తన అర్ధాంగి తల్లిదండ్రులకు విశ్రాంతినివ్వాలి. చిగురించిన తన కోరికలు పుష్పించాలి. అప్పుడు జీవితం ఎంత మధురం!

ఈ విధంగా తలపోసి కునికిన ప్రకాశం ఒంటిమీద మెత్తని చెయ్యి పడింది. కళ్ళు తెరచి చూస్తే చిరునవ్వు నవ్వుతూ ఎదుట ప్రతిమ నిలబడి వుంది.

"నిద్రపట్టింది మీకు! తుని వచ్చింది. కాఫీ తీసుకుందాం. ముఖం, చేతులూ కడుక్కోండి" అంది.

సాయంత్రం తన స్టేషను వస్తూంటే ప్రకాశం కిటికీలోంచి వంగి చూడటం మొదలుపెట్టాడు ఏదో హృదయంలోని తీపి కూనిరాగాలు తీయిస్తోం దతని చేత. ప్రతిమ ప్రకాశాన్ని చూసి నవ్వుకుంది.

"ఇప్పుడింటికి వెళ్ళి, మీ అమ్మగార్ని వంక చేసుకోమనేట్టున్నారే మీరు!—మరీ చంటిపిల్లలయిపోతున్నారండి ప్రకాశం గారూ."

ప్రకాశం సిగ్గుపడి కూర్చున్నాడు. తిరిగి అతను తలెత్తి చూసేసరికి నీరు నిండిన నేత్రాలతో చూస్తూ వుంది ప్రతిమ

"అదేమిటి! ప్రతిమాదేవీ!" అన్నాడు ప్రకాశం.

"ఆరోజు మిమ్మల్ని అవమానించాను. ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియటం లేదు. కాని, అప్పట్నుంచే ఏదో ఫీలవుతున్నాను.—ఆరోజు నా తెలివితక్కువ పనికి క్షమించారా! ప్రకాశం గారూ!"

"ఓస్! ఇంకా అది మనసులో పెట్టుకు కూర్చున్నారటండీ. నేనప్పుడే మర్చిపోయా నావిషయం." అన్నాడు ప్రకాశం నవ్వుతూ.

"నన్ను మరచిపోతారా!" అంది ప్రతిమ. మళ్ళీ కనుకొలకుల్లో నీళ్ళు నిలిచాయి.

"ఎలా మరచిపోతాను! నాయింటి వినయాలక్ష్మి ఆప్యాయంగా అడిగి, నా పట్ల యింత శ్రద్ధచూపిన మిమ్మల్ని మరచిపోతే నన్ను నేను మరచిపోయినట్టే." అన్నాడు ప్రకాశం.

రైలు స్టేషనులో ఆగింది. కూలీని పిలిచాడు ప్రకాశం.

"మీ కభ్యంతరం లేకపోతే-మాయింటికి వచ్చి మా అమ్మ నొకసారిచూసి వెళ్ళమని కోరుతున్నాను."

"క్షమించండి. ఆ అదృష్టం తరువాత కలిగించుకుంటాను. సెలవు"

ప్రకాశం ప్లాటుఫారంమీదకు దిగాడు.

"ఈ బత్తాయిలు మీ అమ్మగారికి నా ప్రార్థనగా సమర్పించండి." కిటికీలోనుండి బత్తాయిలబుట్ట అందిస్తూ అంది ప్రతిమ.

"ఎంత ప్రేమ ప్రతిమా దేవి! మీకు మా అమ్మంటే."

"అది నా అదృష్టం."

రైలు కూత పెట్టి మోతతో బయలుదేరింది. అశ్రుసిక్త నయనాలూ, కరచాలనమూ రైలుతోపాటు క్రమంగా దూరమయ్యాయి ప్రకాశానికి.

తనకోసం ముద్దుక్రిష్ణ స్టేషనుకి వచ్చాడేమోనని చూశాడు ప్రకాశం. రాలేదు.

"జట్కా ఎయ్యమంటారా బాబూ!"

కావాలని తలవూపాడు - జట్కావాడు సామాన్లు తీసుకుని బయటకువెళ్లాడు. గేటు వద్ద టిక్కట్టు యిచ్చి జట్కా దగ్గరకు వచ్చాడు. ప్రకాశం జట్కాలో ఎక్కగానే 'ఛళ్ళు'మన్న దెబ్బతో గుఱ్ఱం పరుగెత్తింది.

ఎన్నాళ్ళకు చూడగలుగుతున్నాడు తన వూరిని - ఇక నిత్యం గుడిపోలయ్య మధుర తత్వాలు వినవచ్చు-అటంబాంబులకి హడిలే క్రిష్ణవేణమ్మత్తయ్యగారి రోదనం విని నవ్వుకోవచ్చు.

తన వూరెంతమంచిది. ఏమిటో యీ మమత. పదాలుపాడుతూ కొడ్డంటవడిచేపడుచుల్ని దాటింది బండి. వారెంత నిర్మల హృదయులు! ఈ అమాయకత్వం, నైర్మల్యం పట్టణవాసుల కెలావస్తాయి.

తెల్ల కొంగలు బారుగా ఎగురుతున్నాయి. బంగారు పండించిన పంటపొలాలు, తీరకగా సూర్యకిరణాలను మింగడానికన్నట్లు నోళ్లు విచ్చుకున్నాయి. దూరాన పాలేళ్ళు పశువుల్ని మళ్ళిస్తున్నారు. అస్తమయసూర్యుడు అరుణిమ పులుముకొన్నాడు.

ఊరు సమీపిస్తున్నకొద్దీ ప్రకాశాని కాత్రుత హెచ్చుతూవుంది. గుఱ్ఱం వడిగా పరుగెడుతున్నా రోడ్డు ముందుకెళ్తున్నట్టుంది. అదిగో దూరాన మఱ్ఱిచెట్టు! గుడిపోలయ్య తత్వాలు వినపడడంలేదేమి చెప్మా. అడుగో తనయులు దూరాన! [illegible] లలో తన తల్లిని చూడగలడు. బాలమ్మగారు అరుగుపైనుంచి తొంగి చూస్తూ వుంది. నవ్వుతూ నమస్కరించాడు తను. అరె! అదేమిటి! మాట్లాడకుండా లోపలకు వెళ్ళిపోయింది! గుర్తుపట్టనంత మారిపోయాడా తను!

గుఱ్ఱం వగరుస్తూ ప్రకాశం యింటిముందాగింది.

బండిలోనుంచి క్రిందికురికి, తన లెదరు సూటుకేసు తీసుకుని లోపలకు వెళ్ళాడు ప్రకాశం.

బంగారయ్య, మా లక్ష్మమ్మ, ముద్దుక్రిష్ణ, జగన్నాధరావు, కిరీటి మంచుని వున్నారు. ఒక్కరిముఖమూ ఆహ్వానిస్తున్నట్టులేదు. ఎదురుగా తల్లి మంచం కనబడింది.

కిరీటిని చూసి ఉత్సాహంగా అడిగాడు ప్రకాశం.

"ఫస్టుక్లాస్, టానిక్సూ మెడిసిన్సూ తెచ్చా నాన్నగారూ. అమ్మేది?"

హాలంతా నిశ్శబ్దాన్ని జవాబిచ్చింది.

"ఎవరూ మాట్లాడరు. అమ్మెక్కడ."

కిరీటి వణుకుతున్న చేయి పైకి లేచి వ్రేలితో గోడమీది సుభద్రాదేవి ఫోటోను చూపింది.

"అమ్మా"—ప్రపంచాన్నంతటినీ బ్రద్దలు చేసినంత అరపువచ్చింది. చేతిలోని లెదరు సూటుకేసు జారి ప్రకాశం పడిపోయాడు. కిరీటి, బంగారయ్యలు ప్రకాశాన్ని పట్టుకున్నారు. ముద్దుక్రిష్ణ పరుగునవెళ్ళి నీళ్ళు తెచ్చి ప్రకాశం ముఖాన జల్లాడు.

సూటుకేసు మూత తెరచుకొని—బయటపడిన మందుసీసా బ్రద్దలై నేలంతాపారింది. విలువైన చీర జరీఅంచు మిలమిల మెరుస్తూ వుంది.

ప్రకాశం కళ్లు తెరచి లేచాడు. ఎదురుగా తల్లిశయ్య కనపడింది. అతనికి దుఃఖం ముంచుకువచ్చింది. కళ్లవెంబడి గోదావరి ప్రవహిస్తూంటే తల్లి శూన్యశయ్యని సమీపించాడు.

"అమ్మా! నాకు దర్శనమైనా యివ్వకుండా వెళ్ళిపోయావా అమ్మా!" మరి— నీ పిచ్చివాన్ని—ప్రకాశం వచ్చాడమ్మా" అతనికి వెక్కి వెక్కి ఏడ్పు. ఏడ్పులోంచే నవ్వుతూ అన్నాడు. "ఒకసారి వచ్చి చూసెయ్యమ్మ నీప్రకాశాన్ని. నీప్రకాశం పెద్ద డాక్టరమ్మా! పెద్ద పెద్ద బహుమతులు సంపాదించాడమ్మా! నీకోసం మంచి మందులు తెచ్చాడమ్మా!... అమ్మా...నిన్ను కళ్ళారా చూడాలని గంపెడాసతో వచ్చానమ్మా!...... ఒక్కసారి నీముద్దుబిడ్డ ప్రకాశానికి కనపడవమ్మా నీకోసమే బ్రతికిన నీ కన్నకొడుకు వచ్చాడమ్మా; ఒక్కసారి నీపాదాలు కళ్ళకద్దుకోనీయవమ్మా!... అమ్మా!..." గొల్లున ఏడ్చే ప్రకాశం భుజంమీద చెయ్యివేసి,

(47 వ పేజీ చూడండి)

**FREE**

అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుండుటకుగాను, రాజవైద్యుల సలహాలు వుచితముగా చెప్పబడును. వయస్సు, రోగసూచనలు చెప్పవలయును.

Contact:
MADAN MANJARI PHARMACY,
JAMNAGAR (SAURASHTRA)
బొంబాయి ఏజెంటు: Honesty.
Tea Depot, opp. Plaza cinema
Dadar, Bombay.

**తరచుగ మూత్రవిసర్జన**

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయునదేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కినవారిని అరోజూకారోజు మృత్యువుకు అసన్నుల చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమలను [illegible]కుండుట, నడుములో నొప్పి, చూపు మాంద్యము, కొందల్లో నమ్మరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. తైలక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో వగుళ్ల తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవించవచ్చును.

"సీవన్ ధారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండి నివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "సీవన్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనాని వైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్ధముల, ప్రాకృతిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "సీవన్ ధారమ్" కొద్ది వ్యయముతో, సుళువుగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తినకొనవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర: 50 మాత్రల సీసా రు. 6-75
ప్యాకింగు పోస్టేజి ఉచితము.
లభించు స్థలము:
Venus Research Laboratory (A. P. W
P. O Box No. 587. Calcutta.)

# సుభద్రా సదన్

(23 వ పేజీ తరువాయి)

"ప్రకాశం" అని పిల్చాడు బంగారయ్య.

"నీ పరీక్షలలోనే మీ అమ్మగారికి ఒక రాత్రి హఠాత్తుగా తీవ్రమయ్యింది ఆస్త్మా. క్షయలోకి దింపిన ఫలితమిది. అలా ఎప్పుడూ జరగదని డాక్టరనుకున్నాడు.—కాని జరిగింది.

ఆమె దేవత, అందుకే మందులకోసం పరిగెత్తే మమ్మల్నాపింది. మీ నాన్నగార్ని దగ్గరకు పిలిచింది.

"ప్రకాశాన్ని చూడాలని వుందండీ."

"టెలిగ్రామిస్తాను. రేపు ప్రొద్దుటికి వస్తాడు." అన్నారు మీ నాన్నగారు.

"ఇప్పుడు వెర్రినాన్నకు పరీక్షలు కదూ."

"అవును."

"ఈ పరీక్షలలో వాణ్ణి పిలిపించవద్దు." ఆమెకు ఆయాసం అధికమైంది.

"నేను డాక్టరును పిలుచుకు వస్తాను. నువ్వు కంగారుపడకు" వెళ్ళబోయే భర్తను చేసంజ్ఞతో ఆపుచేసింది.

"డాక్టరక్కర్లేదు. నాకు బాగా నేవుంది" —కళ్ళు బరువుగా తెరుస్తూ మాట్లాడింది.

"నాకింక మందులవసరం లేదు. నా నమస్కారాలు స్వీకరించండి, ప్రకాశం మిమ్మల్ని జాగ్రత్తగా చూస్తాడు. మీరింక విశ్రాంతి తీసుకోవాలి. నాకోసం ప్రకాశాన్నేడ్వవద్దని చెప్పండి.

ఎదురుగా పటంలో పార్వతీపరమేశ్వరుడికి కుసుమాంజలి నిస్తూ వుంది. పార్వతీదేవికి నమస్కరించింది. అలాగే కష్టంగా రెండు చేతులూ కలిపి కడసారి-మీ నాయనకు నమస్కారం చేసింది...అందరివంకా చిరునవ్వుతో చూసింది...అంతే...చంద్రుడస్తమించాడు. లోకాన్నంతనీ చీకటితెర కప్పేసింది."

"అబ్బ! చాలింక భరించలేను. అమ్మా! నాకు నువ్వు కావాలి!"

"ప్రకాశం" అని పిలిచాడు బంగారయ్య

"నాకు మా అమ్మ కావాలి. అమ్మలేక బతకలేను."

కిరీటి నిశ్చలంగా ఫోటోవంక చూస్తూ నిలబడి పోయాడు.

అతని నయనాలనుండి రెండశ్రుబిందువులు రాలాయి.

"ప్రకాశం! మీ అమ్మను చూడాలని వుందా?" అన్నాడు బంగారయ్య.

"అవును" అన్నాడాశతో చూస్తూ ప్రకాశం.

"నువ్వు చాలా చదువుకున్నవాడివి - మూఢుడవు గావు. భౌతికశరీరంలో మీ అమ్మ ఒక్కతెగానే కనపడింది,—

మీ అమ్మ స్వర్గవాసి అయిన రోజున-ఆమెను తెలిసిన ప్రతిజీవీ శోకించింది—గుడిపోలయ్య ముద్దుక్రిష్ణ, యిరుగు పొరుగు వనితలు నటులు-వీరందరూ నీ తల్లి స్వర్గ నిర్గమనానికి రోదించారు. మీ అమ్మ అప్పుడు ఒక్కతే. ఇప్పుడామె అందరి హృదయాల్లోనూ వుంది. నీ తల్లి నీకిచ్చిన సందేశం-నువ్వు పుట్టినప్పుడు చేటలోపడి కేరున ఏడ్చావు. నీ జననానికి ప్రపంచకమంతా సంతోషించింది-నీ మరణానికి ప్రపంచమంతా గొల్లుమని ఏడ్వాలి-ఈ సందేశాన్ని, నీ మాతృదేవత మూగగా సేవజేస్తూ వేలజీవుల ప్రేమను చూరగొన్న సత్యాన్ని నువ్వాచరించాలి.

నేను పెసరట్లమ్మి, రెండడుగుల గజంబద్దతో కొల్చి, ఇంటింటికీ తిరిగి, మా సంచేసి బట్టల వ్యాపారంలో డబ్బుగడించాను. కారణం?- ఎవరమోహం చూసినా న్యాయం, దయ, ఋజువర్తన నాకు కలగలేదు. బహుశః నీతండ్రి సాంగత్యంవల్ల—నీతల్లి నేత్రాలు నువ్వునరించి నన్ను వాత్సల్యంతో ప్రథమంగా చూసినపుడు — ఈవి నన్ను వీపున చరిచి నీ చదువు సంస్కారం చూపింది. విషపాత్రలో మధువుపోసినా విషమే అవుతుంది. మురికిగుంటలో మంచినీరు పారినా మురికిపోదు—నేను మురికిగుంటను. నా ప్రార్థనలు భగవంతుని కందవు. నీమాతృదేవి నన్ను క్షమించమని భగవంతుణ్ణి ప్రార్థించి ఉంటుంది. దానిఫలితమే నీ వైద్యవిద్య. మీ నాన్న వేతనవృద్ధి.

ప్రకాశం! ఈవిధంగా నీతల్లి అజ్ఞాతంగా వుండి—వడ్డీకు వడ్డీలు కాజేసిన లోభిని, ఎన్నో సామాన్య బీదసంసారాల్ని వ్యాపారంలో కబళించిన దుర్మార్గుణ్ణి-నన్ను— మార్చింది. ఇప్పుడు చూశావా నీతల్లిని? నీ తల్లి, నీకిచ్చిన సందేశాన్నాచరించి కర్తవ్యాన్ని నిర్వర్తిస్తావా? లేక-జీవితానికి భయపడి భీరువై పారిపోతావా?

"లేదు. తప్పకుండా అమ్మ ఆశయాన్నాచరణలో పెడ్తాను—నే నేం చేయాలిప్పుడు?" నిరీక్షణంగా బంగారయ్యవైపు చూశాడు ప్రకాశం.

ఎమ్.బి.బి.ఎస్.లందరూ చదువుతున్నారు. ప్రభుత్వాసుపత్రులూ వున్నాయి. ప్రతి ఒక్కరూ పీడించి, డబ్బుతీసుకుని, రంగు నీళ్ళుపోసి రోగాలెక్కువ చేస్తున్నారు.

ప్రభుత్వ న్యాయస్థానాలెక్కువవుతున్నాయంటే—అన్యాయం పెరిగిందన్న మాట. అదనపు ప్రభుత్వాసుపత్రులవసరమయ్యాయంటే అనారోగ్యం అభివృద్ధి చెందిందన్న మాట—కాని మనవూరిలో ఆసుపత్రులేమీ లేవు. అందుచేత నువ్విక్కడ ప్రాక్టీసు పెట్టాలి."

"తప్పకుండా పెడతాను. కాని......" అన్నాడు ప్రకాశం సంకోచిస్తూ.

"నాకు జన్మ యిచ్చినది మా అమ్మకాదు. మీ అమ్మ — ఇప్పుడే కళ్ళుతెరిచి ప్రపంచాన్ని చూస్తున్నాను. గతంలోని నా పీడ కలలో బాధితులందరూ తమకు జరిగిన అన్యాయాన్ని చెప్తున్నారు—మానవుడిగా పుట్టిన నీకు, దానవుడిగాదో చేశావక్కడిదని అడుగుతున్నారు—నేను నా తప్పు గ్రహించాను—కాని—నేను భగవంతుణ్ణి క్షమాభిక్ష అడగలేను. నా అన్యాయానికి గురియైనవారి పడగాలి—దాని కొక్కటే మార్గం—ఇప్పటివరకూ నే నార్జించిన లక్షలు నీ కిస్తున్నాను — 'సుభద్రా సదనము' నిర్మించి ఉచితంగా వైద్యం చేయి. కాని ఎక్కడా 'బంగారయ్య' అనే అక్షరాలు కనపడకూడదు—అప్పుడే భగవంతుడు నన్ను క్షమిస్తాడు—అప్పుడే నేను చేసిన పాపాలకు నిష్కృతి లభిస్తుంది—ఈ రోజు అస్తమించిన సూర్యుడు రేపుదయించక మానడు—తుపాను తాకిడికి నేలగరచిన తన పూరింటిని దీనంగా చూసేవాడు పురుషుడు కాడు. — మాయింట్లో కొన్ని పిచికలు గూటిని కట్టాయి —— ప్రొద్దుట షాపుకి పోయేప్పుడు గూడు పడగొట్టేవాణ్ణి...... సాయంత్రం తిరిగివచ్చేసరికి గూటి పునర్నిర్మాణం జరిగేది.

నాటినుంచి నేను నేర్చినపాఠం — ఆపద, ఓటమి విధికృత్యాలు. దైన్యం, దుఃఖం దాని నేస్తాలు — ధైర్యం, స్థైర్యంతో వాటి నెదిరించినప్పుడే జీవనయాత్ర తాపీగా సాగేది — చదివినవాడికి చదవనివాణ్ణి నే నేం చెప్పాలి."

* * *

"ఇదీ మా గాథ పార్వతీ! తర్వాత ప్రకాశానికి నాకు వివాహమయిందని వేరే చెప్పక్కర్లేదనుకుంటాను. ఇప్పటికీ ఎప్పటికీ ఒకే చిత్రం! హాస్పటలులో చికిత్సకు వచ్చే ప్రతివ్యక్తీ మా అత్తగారి మూర్తికి మ్రొక్కి ఆశీస్సులు తీసుకోవడం ఆచారం. హాస్పటలుకి విషణ్ణవదనం వచ్చిన వ్యక్తితో వికాసంతో వెళ్తాడు.—

ఎవరో నిండు చూలాలు వ్యగ్రావుం వస్తూ దారిలో నెప్పలుపడుతూ, యిక్కడకువచ్చి, ప్రవేశానికి ముందు అత్తగారి చిత్రువుకి నమస్కరించ నిరాకరించిందని విని వచ్చాను. నన్ను చూడగానే మా అత్తగారికి చేతులు జోడించావు — ఇప్పుడు నీకంతా అర్థమైవుంటుంది."

"ఎంత విషాదగాథ ప్రతిమా! — మీ అత్తగారి చిత్రం నా మనసులో శాశ్వతంగా ముద్రవేసింది."

"సరేలే. చాలా రాత్రయింది. విశ్రాంతి తీసుకో. నీకేం కావాలన్నా కబురు పంపు. మరేం భయంలేదు. సుఖప్రసవమౌతుంది." పార్వతికి దుప్పటి కప్పి వెళ్లిపోయింది ప్రతిమ.

కిటికీలోంచి దూరాన మినుకు మినుకుమనే నక్షత్రం కనపడుతోంది పార్వతికి. సుభద్రాదేవి పటం మనసులో తల్చుకుందామె.

(అయిపోయింది)★